# మనం

అనంతపురం / శ్రీ సత్యసాయి జిల్లా

శనివారం - ఫిబ్రవరి 07 - 2026 - పేజీలు 08





# మెడికల్ కళాశాలలో.. మంత్రివర్యా.. అవినీతి ల్యాబ్

- నకిలీ పత్రాలతో 36 మంది ఉద్యోగాల్లోకి చక్రం తిప్పిన అప్పటి ఏవో.. ఇప్పటి ఏడీ సోనియా
- ఉద్యోగాల సమర్పణకు రూ.కోట్లలో చేతులు మారిన వైనం
- నేడే వైద్య కళాశాలలో మంత్రి సత్యకుమార్ సమావేశం
- ఆందోళనలతో మంత్రి దృష్టికి తీసుకెళ్లేందుకు పలువురు సన్నాహాలు
- అవినీతిపరుల ఆట కట్టిస్తే.. కూటమికి మంచి పేరే

అనంతపురం, ఫిబ్రవరి 6 మనంన్యూస్ :

డబ్బుంటే.. డబ్బిస్తే అవినీతి ఉన్నతాధికారులు అమ్ముడుపోతారు. ఏ పని అడిగినా.. ఏదీ కాదనకుండా ఇట్టే చేసేస్తారు. అది ఏ శాఖ అయినా సరే, అవినీతి ఆ స్థాయిలోనే పని చేస్తుందట మరి. ఫలానా ఉద్యోగానికి ఫలానా పరీక్ష ఉత్తీర్ణత కావాలన్నా.. కనీస నిబంధనలను కూడా తుంగలోకి తొక్కి డబ్బుంటే చాలు డబ్బే పరమావధి అన్నట్లుగా ఉద్యోగాలు పొందేశారు. అది ఎక్కడో కాదు ప్రజలందరూ దేవాలయంగా భావించే వైద్య వృత్తి కళాశాలలోనే.. ఈ అవినీతి రాజ్యం మేలుతోందట. అది కూడా వైద్యశాఖ మంత్రి సత్యకుమార్ ప్రాతినిధ్యం వహిస్తున్న అనంతపురం జిల్లాలోనే ఈ భారీ అవినీతి కుంభకోణం వెలుగులోకి రావడం ప్రస్తుతం దుమారం రేపుతోంది. **ఆ వివరాలలోకి వెళ్తే..**

**మంత్రివర్యా.. మెడికల్ కళాశాలలో అవినీతి ల్యాబ్..**

అనంతపురం జిల్లా ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ఔట్సోర్సింగ్ ల్యాబ్ టెక్నీషియన్‌గా పని చేస్తున్న

-మిగతా 2లో

## పలు కేసుల్లోని నిందితుడు
# పోలీసులపై దాడి

- చిలమత్తూరులో సంచలనంగా మారిన ఘటన
- టేకులోడు అత్యాచారం కేసులో బెయిల్ పై నిందితుడు కోర్టుకు హాజరుకాకుండా తిరుగుతున్న వైనం
- పట్టుకొనేందుకు ప్రయత్నించిన పోలీసులు
- నిందితుడి దాడిలో ఒక సీఐ, ఒక కానిస్టేబుల్‌కు గాయాలు




చిలమత్తూరు, ఫిబ్రవరి 6 మనం న్యూస్ :

హిందూపురం పోలీస్ సర్కిల్ పరిధిలోని చిలమత్తూరులో శుక్రవారం సంచలన సంఘటన చోటుచేసుకుంది. పలు కేసుల్లో నిందితుడిగా ఉండి, పోలీసుల మోస్ట్ వాంటెడ్ లిస్ట్ లో ఉన్న ఓ క్రిమినల్ పోలీసులపై దాడి చేసి గాయపరిచిన సంఘటన సంచలనంగా మారింది. జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం... 2024లో చిలమత్తూరు మండలం టేకులోడు వద్ద అత్తా కోడలి పై జరిగిన

-మిగతా 2లో

## ప్లానింగ్‌లో బెటర్‌గా.. రూ.కోట్లు
# మేసేస్తున్నారు!

- శారదా నగర్‌లో వెలుగులోకి ఓ భారీ అవినీతి
- ప్రభుత్వానికి జమ కావాల్సిన 14 శాతం పన్ను రూ. కోట్లు మింగుళ్లు
- చక చక నిర్మాణాలు అనుమతి లేదంటున్న ప్లానింగ్ అధికారులు
- బిల్డింగ్ యాజమానికి మద్దతుగా స్థానిక కొమ్మినేని శ్రీనివాసులు ?
- ఎమ్మెల్యే పేరు వాడేసినా ఓ మధ్య వర్తికి రూ.17 లక్షలా మామూళ్లట ?
- పాతకాలం నుండి పన్ను కట్టాం అంటూ పాతపాటే..
- ప్రభుత్వానికి ఆదాయం సమకూర్చడంలో ఉన్నతాధికారుల మీనవేశాలు




శ్రీ సత్యసాయిబాబా హైయర్ ఎడ్యుకేషన్.. ఎదురుగా ఓ ఎకరా స్థలంలో నగరపాలక అనుమతులు లేకుండా బెటర్మెంట్ చార్జెస్ ఎగ్గొట్టి సాగుతున్న నిర్మాణ పనులు

(అనంతపురం నగరపాలక నుండి సీనియర్ జర్నలిస్ట్ చెరుకూరి రామాంజనేయులు)

ఫిబ్రవరి 6, మనంన్యూస్ :

అనంతపురం నగరపాలక సంస్థలోని ప్లానింగ్ విభాగంలో దోపిడీపర్వం సాగుతూనే ఉంది. పన్ను రూపంలో ప్రభుత్వానికి పెద్ద మొత్తంలో జమ కావాల్సిన బెటర్మెంట్ చార్జీలను (14శాతం పన్ను) బ్రేడ్, జాములాగా బెటర్‌గానే రూ.కోట్లలో మేస్తున్నారు. అనంతనగరంలో అనుమతులు పొందుతున్న ఆ బిల్డింగులలో నూటికి 40 శాతం పైగా 14 శాతం పన్ను లేకుండా ఎవరికి వారు చేతివాటం ప్రదర్శిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు. అనంత నగరంలో కళ్ళ ముందు ఎకరాలకు ఎకరాల్లో బహుళ అంతస్తులు కళ్యాణమండపాలు ఏర్పాటు అవుతున్న వాటికి నగరపాలక నుండి అనుమతులు లేకుండా.. ఇక్కడి ప్లానింగ్ అధికారులు చోద్యం చూస్తున్నారు. చర్యలు తీసుకోవాలంటే తీసుకోవాలన్నట్లుగా నోటీసులకే పరిమితం అవుతూ కొన్నింటిని, షాట్ ఫాల్ పెడుతూనే మూడో కంటికి తెలియకుండా మరికొన్నిటిని ప్రోత్సహిస్తున్నారు. వీటి పర్యవస్తానం ప్రభుత్వ ఆదాయానికి నష్టం కలగడంతోపాటు కొందరు ప్రదర్శిస్తున్న చేతివాటం కారణంగా ఆ పాపాన్ని పాలకులకు కూడా మూటగడుతున్నారు.

**ఎమ్మెల్యే పేరు ప్రస్తావిస్తూ..**

**అనంత ప్లానింగ్‌లో దోపిడీ పర్వం !**

మంచి మెజారిటీతో తనను గెలిపిస్తే అనంతపురం అర్బన్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని అనంత ప్రజానీకానికి దగ్గుబాటి ప్రసాద్ ఎన్నికల ముందు హామీ ఇచ్చాడు. అనుకున్న విధంగానే ఆయన వంతుగా అభివృద్ధి కోసం

-మిగతా 2లో

# ప్లానింగ్‌లో బెటర్‌గా.. రూ.కోట్లు మేస్తున్నారు !

*(మొదటి పేజీ తరువాయి)*

తాపత్రయ పడుతుంటే పక్కనే ఉన్న వాళ్ళు అవినీతి మరకలు అంటించేశారు. అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తికాకనే ఆయనకు ఎంత చెడ్డపేరు ఆపాదించాలో అంతయు చేసేశారు పక్కనే ఉన్న వాళ్లే. ఎలాగో అలా ఆ వివాదాల సుడిగుండం నుండి బయట పడదామనుకుంటున్నా ఎమ్మెల్యేకు కొందరు పుణ్యమా.. ఒకదాని తర్వాత మరొకటి వివాదాలు వెన్నంటే వస్తున్నట్లు కనబడుతోంది. గతంలో జరిగిపోయినవి అన్నియూ అనంత ప్రజలు నేటికీ 'టీ'కొట్టు మొదలు షాపింగ్ కాంప్లెక్స్‌ల వద్ద కూడా సమయం దొరికినప్పుడల్లా అనంతలో చోటు చేసుకున్న వివాదాలను దగ్గేస్తున్నారు. ఇది సరిపోదని మళ్లీ ఇప్పుడు కొందరు పలు అనధికారిక భవంతుల వద్ద ఎమ్మెల్యే ప్రసాద్ పేరును విరివిగా వాడేస్తున్నట్లుగా తెలిసింది. మచ్చుకు మరొకటి.. అనంతపురం అర్బన్ శారదానగర్ ప్రాంతానికి చెందిన స్థానిక కొమ్మినేని శ్రీనివాసులు నాయుడు అనే వ్యక్తి ఓ భారీ భవంతి (ఒక ఎకరాలో నిర్మితం అవుతున్న కళ్యాణ మండపం) యాజమానికి మద్దతుగా నిలిచి ఆ భవంతి నుండి నగరపాలక సంస్థకు 14 శాతం పన్ను రూపంలో చెల్లించాల్సిన అక్షరాల రూ.1.90 కోట్లు రాకుండా చేశాడని సమాచారం. అయితే అనంత నగరపాలక ప్లానింగ్ అధికారులు ఆ కళ్యాణ మండపానికి తాము ఎలాంటి అనుమతి మంజూరు చేయలేదని, ప్రస్తుతం ఆ భవన నిర్మాణ ఫైలు షార్ట్‌ఫాల్‌తో పెండింగ్లో ఉందని చెబుతున్నారు. మరి అనుమతి మంజూరు కాకుండానే.. ఎకరా స్థలంలో భారీగానే కళ్యాణ మండపం నిర్మాణ పనులు చకచక జరుగుతుండడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇదిలా ఉంటే ఈ బిల్లింగ్ జోలికి ఏ ప్లానింగ్ అధికారులు రాకుండా తాను చూసుకుంటానని ఓ మధ్యవర్తి అక్షరాల రూ.17 లక్షల వరకు బిల్డింగ్ యాజమాని నుండి సాక్షాత్తు ఎమ్మెల్యేకే ఇవ్వాలని వసూళ్ల పర్వం సాగించారన్న ఆరోపణ ఉంది. ఈ ఆరోపణ నిజమో.. కాదో.. తెలియాలంటే అనుమతులు లేకుండానే ఇంత భారీస్థాయిలో నిర్మితమవుతున్న కళ్యాణ మండపాన్ని ప్లానింగ్ నిబంధనల మేరకు తొలగించే ప్రయత్నం చేస్తే ఎమ్మెల్యే పేరు చెప్పి వసూళ్లకు పాల్పడిన ఆ వ్యక్తులు తెరపైకి వచ్చే అవకాశం ఉందని పలువురు స్థానికుల అభిప్రాయం. ఇదిలా ఉంటే ఆ ఎకరా స్థలంలో అప్పట్లో పాత భవంతి ఉండేదని దానికి ఆస్తి పన్ను చెల్లించేవారు అన్నట్లుగా (14శాతం పన్ను చెల్లించే పని లేకుండా) రెవెన్యూ విభాగంలోని ఆ రికార్డు రూములో సరికొత్త రికార్డును సృష్టిస్తున్నట్లు తెలిసింది. ఇలాంటి విషయాలపై ఇప్పటికైనా జిల్లాస్థాయి అధికారులు చొరవ చూపి ప్రభుత్వ ఖజానాకు రూ.కోట్లలో జమ కావాల్సిన ఆదాయాన్ని పక్కదారి పట్టకుండా చూడాలని పలువురు కోరుతున్నారు. అనంతపురం నగర పాలక సంస్థలో ఈ బెటర్మెంట్ చార్జీలు రూ.కోట్లలో మింగుళ్లపై.. మరో కథనంలో **'మనం'** పాఠకుల ముందుకు వస్తుందని తెలియజేస్తున్నాం.




**పనులు**
**నిలుపుదల చేశాం :**

నగరపాలక కమిషనర్ బాలస్వామి ప్రభుత్వానికి నష్టం చేకూర్చేలా ఏ భవంతి యాజమాని నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన అట్టి నిర్మాణాలను తక్షణం నిలుపుదల చేస్తామని, ఖచ్చితంగా కఠిన చర్యలు కూడా ఉంటాయని కమిషనర్ తెలియజేశారు. అందులో భాగంగానే ఈ శారద నగర్‌లోని కళ్యాణ మండపం విషయాన్ని ఆయన దృష్టికి తీసుకొని పోగా.. ఖచ్చితంగా చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.

## పలు కేసుల్లోని నిందితుడు పోలీసులపై దాడి

*(మొదటి పేజీ తరువాయి)*



గ్యాంగ్ రేప్ కేసులో కావడి నాగేంద్ర ప్రధాన నిందితుడని ఎస్పీ పేర్కొన్నారు. బెయిల్‌పై బయట ఉన్న నాగేంద్ర, కోర్టు వాయిదాలకు హాజరుకాకుండా తప్పించుకుని తిరుగుతున్నాడని తెలిపారు. నిందితున్ని అదుపులో కి తీసుకునేందుకు మూడు టీములు ఏర్పాటు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. గాలింపు చర్యల్లో భాగంగా చిలమత్తూరు మండలం ఎర్రకొండ అటవీ ప్రాంతంలో నిందితుడు ఉన్నట్లు పక్కా సమాచారంతో పోలీసులు శుక్రవారం తెల్లవారుజామున గాలింపు చేపట్టారు. ఈ క్రమంలో నాగేంద్ర ఆచూకి కనిపెట్టిన చిలమత్తూరు ఎస్సై, హిందూపురం అప్డేట్ పోలీస్ స్టేషన్లో పనిచేసే కానిస్టేబుల్ రవి, మరో కానిస్టేబుల్ కలిసి నిందితున్ని అదుపులోకి తీసుకునేందుకు ప్రయత్నించారు. ఈ క్రమంలో కానిస్టేబుల్ రవిపై నిందితుడు కత్తితో దాడి చేసి గాయపరిచి తప్పించుకున్నాడు. అదే సమయానికి అక్కడికి వచ్చిన సిఐ ఆంజనేయులతోపాటు సిబ్బంది గంటన్నర పాటు తీవ్రంగా గాలించి నిందితుని ఆచూకి కనిపెట్టి, లొంగిపోవాలంటూ హెచ్చరిస్తూ గాల్లోకి కాల్పులు జరిపారు. అయినప్పటికీ నిందితుడు తప్పించుకునే ప్రయత్నంలో మరోసారి పోలీసులపై దాడికి ప్రయత్నించిన్నట్లు పోలీసులు తెలిపారు. ఈ దాడిలో సిఐ ఆంజనేయులు ఛాతీపైనా, చేతికి గాయమైంది. చివరకు పోలీసుల ఆత్మ రక్షణలో భాగంగా నిందితుడి మోకాలిపై కాల్పులు జరిపి అతనిని అదుపులోకి తీసుకొని ఆసుపత్రికి తరలించారన్నారు. నిందితుడు కావడి నాగేంద్రపై జిల్లాలో 41 కేసులు నమోదయ్యాయని, కర్ణాటక రాష్ట్రంలో నిందితులపై ఉన్న కేసులు మొత్తం 70 కేసులు నమోదైనట్లు తెలిపారు. చట్టాన్ని ఎవరూ చేతుల్లోకి తీసుకోకూడదని, నిందితుడు దాడికి పాల్పడడంతో ప్రాణ రక్షణలో భాగంగా సిఐ ఆంజనేయులు తొలుత గాల్లోకి కాల్పులు జరిపి తర్వాత నిందితుడి మోకాలిపై కాల్పులు జరిపినట్లు ఎస్పీ చెప్పారు. చట్టపరంగా నిందితుడికి శిక్ష పడేలా చర్యలు తీసుకుంటామని ఎస్పీ సతీష్ కుమార్ స్పష్టం చేశారు. దాడిలో గాయపడిన పోలీసులను జిల్లా ఎస్పీతో పాటు, హిందూపురం డిఎస్పీ కేవీ మహేష్, కదిరి డిఎస్పి శివ నారాయణస్వామి, సిఐలు ఎస్ఐ, కానిస్టేబుళ్లు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## 22న జరిగే బీసీ సింహ గర్జన జయప్రదం చేయాలి

**బీసీవై పార్టీ విద్యార్థి రాష్ట్ర కన్వీనర్ బీసీ సురేష్ యాదవ్ పిలుపు**

**అనంతపురం, ఫిబ్రవరి 6 మనంన్యూస్ :** భారత చైతన్య యువజన పార్టీ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 22న విజయవాడలోనే జరిగే బీసీ సింహ గర్జన భారీ బహిరంగ సభ ను జయప్రదం చేయాలని బీసీవై పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర కన్వీనర్ బీసీ సురేష్ యాదవ్ పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక ఎస్కేయూ ముఖద్వారం వద్ద ఇందుకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సురేష్ యాదవ్ మాట్లాడుతూ.. బీసీలకు రక్షణ చట్టం అమలు చేయాలి రాజధాని ప్రాంతంలో బీసీలకు 1000 ఎకరాలు భూమిని కేటాయించాలి. బీసీ కులాలకు కార్పొరేషన్ నిధులు సమగ్ర కులగనన విద్యా ఉద్యోగాలలో స్థానిక సంస్థల్లో చట్టసభల్లో 44 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని, ఈ రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నారు. అదేవిధంగా యూనివర్సిటీలో ఖాళీగా ఉన్నటువంటి ప్రొఫెసర్ పోస్టులు నాన్ టీచింగ్ పోస్టులు భర్తీ చేయాలి సంక్షేమ హాస్టల్లో విద్యార్థులకు సరైన భోజనం అందజేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో విద్యార్థి నాయకులు మంజునాథ్ రాము నాయక్ యశ్వంత్ వినోద్ బాబు మరియు బీసీవై పార్టీ నాయకులు లింగారెడ్డి ప్రభాకర్ నారాయణ స్వామి తదితరులు పాల్గొన్నారు.



# మంత్రివర్యా.. మెడికల్ కళాశాలలో అవినీతి ల్యాబ్ !

*(మొదటి పేజీ తరువాయి)*

ఏ.మూర్తి అనే ఉద్యోగి అక్రమ మార్గంలో ప్రభుత్వ విధానాలకు విరుద్ధంగా నియమితులయ్యారు. 2002లో థర్డ్ పార్టీ ఏజెన్సీల ద్వారా లోకల్ ఉద్యోగి కాకపోయినా.. అక్రమార్గంలో ల్యాబ్ టెక్నీషియన్‌గా ఉద్యోగం పొందాడు. వాస్తవానికి ఆ ఉద్యోగాలు పొందాలంటే, స్థానిక అభ్యర్థులు రిక్రూట్‌మెంట్లో కనీసం నాలుగు అకాడమిక్ సంవత్సరాలపాటు చదివి ఉండాలి. తల్లితండ్రులు వృత్తి రీత్యా.. లేదా స్థానచలన రీత్యా తన పిల్లలకు వేరే ప్రాంతాల్లో చదివించినట్లయితే ఎస్ఎస్‌సీ మార్క్స్ మెమోలో ప్రైవేట్ స్టడీ అని ఉంటేనే లోకల్ రెసిడెన్సీకి అర్హుడు. కానీ అవేవీ లేకుండా పక్కాగా ప్రభుత్వ నిబంధనలు విరుద్ధంగా ఈ పోస్టులను భర్తీ చేసినట్లు తెలుస్తుంది. అదేవిధంగా ఓబులేసు అనే ఉద్యోగి మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ పరీక్ష 2010లో ఉత్తీర్ణత సాధిస్తే, 2007లోనే ఎలాంటి విద్యార్హత పత్రాలు లేకుండా ఉద్యోగం ఇచ్చేశారు. అదెలా సాధ్యమైందో ఏమి పుచ్చుకొని మరి అప్పటి ఏవో.. ఇప్పటి ఏడీ సోనియానే సెలవివాల్సి ఉంది. ఇలా చెప్పుకుంటూ పోతే.. దాదాపు 35 మంది వరకు మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ ఉద్యోగాలు పొందారని సమాచారం. ఈ ఉద్యోగాల భర్తీలో 100కు 100శాతం రోస్టర్ పాటించలేదని తెలుస్తోంది. కేవలం ధనమే పరమావధిగా.. అధికారమే అండగా.. కొందరు రాజకీయ నాయకులను అడ్డం పెట్టుకుని అప్పటి ఆ అధికారిణి ఇష్టం వచ్చినట్లుగా విధులను దుర్వినియోగం చేసిందని అత్యంత విశ్వసనీయ వర్గాల సమాచారం. 'మనం' మరో కథనంలో ఆ ఉన్నత ఉద్యోగిణ ఉద్యోగంలోకి చేరినప్పుడు ఉన్న ఆస్తులకు ప్రస్తుతం ఉన్న ఆస్తులకు పొంతనే లేదని ఉద్యోగ నిర్వహణలో ఆదాయానికి మించిన ఆస్తులు సంపాదించిందనే ఆరోపణలు కూడా ఉన్నాయి. వీటన్నింటిని కూడా మరింత లోతుగా కథనం రూపంలో వివరించే ప్రయత్నం చేస్తాం.



ANDHRA PRADESH PARA MEDICAL BOARD
Certificate of Renewal of Registration
Diploma in Medical Lab Technician (Two Years) Course
August 2010
Secretary
A.P.Paramedical Board

**ఉద్యోగం పొందిన కొన్నేళ్ల తర్వాత (2010 సంవత్సరంలో) ఎమ్ఎల్‌టి పరీక్ష పాసైన ఓబులేసు.. ఇదిగో మార్క్స్ మెమో**

### విచారించి చర్యలు తీసుకోండి : పాపిరెడ్డిపల్లి పృథ్వీ



మెడికల్ కళాశాలలో దొడ్డిమార్గంలో భర్తీ చేసిన మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ పోస్టుల విషయంలో నిష్పక్షపాతంగా విచారణ జరిపి దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఏఐఎస్‌బీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాపిరెడ్డిపల్లి పృథ్వీ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్‌కు వినతి పూర్వకంగా విన్నవించారు. కూటమి ప్రభుత్వంపై తమకు నమ్మకం ఉందని, తప్పు చేసినవారు ఎంతటి వారైనా శిక్షిస్తుందని, నేడు జిల్లాలోని మెడికల్ కళాశాలకు రానున్న మంత్రి దృష్టికి కూడా ఈ విషయాన్ని తీసుకెళ్తామని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.


In view of the above circumstances, I request you to kindly issue necessary orders in the matter at an early date.
Enclosures:
2. The Representations along with documents.
Yours faithfully,
Sd/-Dr.S.Sreedevi M.D.,
Principal (F.A.C)
Govt. Medical College
Ananthapuramu.

**అక్రమంగా ఉద్యోగాలు పొందారని ఆరోపణలు ఎదుర్కొంటున్న ఆ 36 మంది ఉద్యోగులు వీరేనట**

# టిడిపి బూత్ మేనేజ్ మెంట్ వర్క్ షాప్‌లో చైర్మన్ లక్ష్మీనారాయణ



**మడకశిర, ఫిబ్రవరి 06,మనంన్యూస్:** విజయవాడ మంగళగిరి తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో శుక్రవారం జరిగిన బూత్ మేనేజ్మెంట్ వర్క్ షాపులో రాష్ట్ర కుంచిటి వక్కలిగర కార్పొరేషన్ చైర్మన్ ఎన్. లక్ష్మీ నారాయణ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జల వనరులశాఖమాజీమంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు, శ్రీసత్యసాయి జిల్లా టిడిపి కన్వీనర్, ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, తదితరులు హాజరై పార్టీ మరింత బలోపేతానికి తీసుకోవాల్సిన వివిధ అంశాలు పట్ల వారు పలు సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మనం ప్రతినిధితో చైర్మన్ ఫోన్లో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అమలు పరుస్తున్న సూపర్ సిక్స్ పథకాలు అమలు, అభివృద్ధిసంక్షేమపథకాలనుప్రజల్లోకి తీసుకెళ్ళడం తో పాటు, అర్హులైన ప్రతి ఒక్కరికి అందే విదంగా పార్టీశ్రేణులు,పార్టీ ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు తమవంతు బాధ్యతగా పాటుపడాలని, స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాల్లో కూడా టిడిపి జెండా ఎగురవేసే దిశగా క్షేత్ర స్థాయిలో బూత్ కమిటీలను మరింత బలోపేతం చేసే దిశగా అడుగులు వేయాలని వారు సూచనలు, సలహాలు నిచ్చారని చైర్మన్ వివరించారు. ఈ కార్యక్రమంలో అగళి జడ్పీటీసీఉమేష్ ఆచారి,మడకశిర మార్కెట్ యార్డు చైర్మన్ బిఎస్ గురుస్వామి, రొళ్ల సింగల్ విండో అధ్యక్షుడు దాసి రెడ్డి, ఏపీఐఐసి రాష్ట్ర డైరెక్టర్ రొళ్ల కొండ రామకృష్ణ, అగళి మండలం టిడిపి క్లస్టర్ కో కన్వీనర్ కమ్మర శివన్న, తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ ద్యామలాంభ దేవికి ప్రత్యేక అలంకరణ పూజలు

- ఆరెంజ్ పండ్లు హారంతో భక్తులకు దర్శనం

- దేవాలయం అర్చకులు మంజునాథ్, పవన్ స్వామిలు



**అమరాపురం,ఫిబ్రవరి 06,మనంన్యూస్:** కర్నాటకలోనిచిత్రదుర్గజిల్లా హిరేగుంటనూరు శ్రీ ద్యామలాంభ దేవికి మాఘ మాసం శుక్రవారం సందర్భంగా ప్రత్యేక అలంకరణతో విశేష పూజలు నిర్వహించినట్లు దేవాలయం ప్రధాన పూజారులు మంజునాథ్, పవన్ స్వామిలు తెలిపారు. ఉదయం అమ్మ వారికి పంచామృతభిషేకం, కుంకుమర్చనలు జరిపి ఆరెంజ్ పండ్లు, వివిధ రకాల పూలు పూల మాలలతో ప్రత్యేకంగాఅలంకరణ చేసి, నైవేద్యం సమర్పించి మహామంగళ హారతి తీర్థ ప్రసాదం వితరణ చేశారు. దేవాలయం అభివృద్ధి కమిటీ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో భక్తులకు అన్న ప్రసాదం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఈ ప్రాంత వాసులే కాక, కర్నాటకలోని వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులతో పాటు,మడకశిర ప్రాంతానికి చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రేషన్ దుకాణంలో తూకాలు సక్రమంగా లేకపోతే చర్యలే

కార్డుదారులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తూకం ప్రకారం సరుకులను చౌక ధరల దుకాణదారులు అందించాలి - జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్

**అనంతపురం, కలెక్టరేట్ ఫిబ్రవరి 06 మనంన్యూస్ :** కార్డుదారులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తూకం ప్రకారం సరుకులను చౌక ధరల దుకాణదారులు అందించాలని జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ ఆదేశించారు. శుక్రవారం అనంతపురం నగరంలోని రాజీవ్ కాలనీలో ఉన్న చౌక ధరల దుకాణాన్ని జాయింట్ కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా షాపులో నిత్యావసర సరుకులను పరిశీలించి భౌతిక నిల్వలలో ఎలాంటి వ్యత్యాసం లేనట్లుగా గుర్తించారు. ఇందులో భాగంగా వచ్చిన కార్డుదారులతో ఏఏ సరుకులను ఇస్తున్నారని జెసి విచారించగా, బియ్యము,



పంచదార, గోధుమపిండి ఇస్తున్నారని కార్డుదారులు తెలిపారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ కార్డుదారులకు తూకం ప్రకారం సరుకులను చౌక ధరల దుకాణదారులు ఇవ్వడం లేదని ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. కనుక చౌక ధరల దుకాణదారులు ప్రతి కార్డుదారునికి వారికి కేటాయించిన నిత్యావసర సరుకులు సరైన తూకంతో ప్రతి నెల 1వ తేదీ నుండి 15వ తేదీ వరకు రేషన్ షాపును తెరిచి ఉంచి కార్డుదారులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పంపిణీ చేయాలని ఆదేశించారు. అదేవిధంగా 65 సంవత్సరాల పైబడిన వృద్ధులకు, వికలాంగులకు మరియు మంచానికి పరిమితమైన వారికి ప్రతినెల వారికి కేటాయించిన నిత్యవసర సరకులను వారి ఇంటి వద్దనే పంపిణీ చేయాలని ఆదేశించారు. జిల్లాలో చౌక ధరల దుకాణదారులు అవకతవకలకు పాల్పడినట్లయితే అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఓ వెంకటేశ్వర్లు, సీఎస్డీటి భాష పాల్గొన్నారు.

# హంతకులను కఠినంగా శిక్షించాలి



**ధర్మవరం అర్బన్ ఫిబ్రవరి 6 మనంన్యూస్ :** శింగనమల మండలం తరిమెల గ్రామంలో జరిగిన అంగన్వాడీ కార్యకర్త ఎల్లమ్మ హత్య చేసిన హంతకులను కఠినంగా శిక్షించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు అయూబ్ ఖాన్, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జంగాలపల్లి పెద్దన్న, సిఐటియు సీనియర్ నాయకులు ఎస్హెచ్ భాష డిమాండ్ చేశారు. స్థానిక ధర్మవరం ప్రాజెక్ట్, అంగన్వాడీ యూనియన్/ సిఐటియు/రైతు సంఘం, ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మార్వో కార్యాలయం వద్ద నిరసన తెలియజేస్తూ, అంగన్వాడీ టీచర్ నుఅతికిరాతకంగా హత్య చేసిన హంతకులను వెంటనే అరెస్టు చేసే కఠినంగా శిక్షించాలని,మనరాష్ట్రంలో,జిల్లాలో,మత్తు పదార్థాలు, డ్రగ్స్ ను పూర్తిస్థాయిలో నిర్మూలించాలని జిల్లాలో మహిళలపై, విద్యార్థులపై జరిగే ఈ ఆకృత్యాలను వెంటనే నియంత్రించాలని, నిరసన తెలియజేస్తూ, ఎమ్మార్వో సురేష్ కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో, రైతు సంఘం నాయకులు శేషంపల్లి మారుతి, సిఐటియు నాయకులు, జై వి రమణ, ఎల్ ఆదినారాయణ,ఎస్.రఫీ, ధర్మవరంప్రాజెక్టఅంగన్వాడియూనియన్‌నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి అక్రిడిటేషన్ కార్డులను మంజూరు చేస్తాం

- అనంతపురం జిల్లాలో 551 అక్రిడిటేషన్‌లు మంజూరు
- కలెక్టర్,జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్ ఓ.ఆనంద్

**అనంతపురం, కలెక్టరేట్ ఫిబ్రవరి 06 మనం న్యూస్ :** జిల్లాలో అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి అక్రిడిటేషన్ కార్డులను మంజూరు చేస్తామని కలెక్టర్ మరియు జిల్లా అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్ ఓ.ఆనంద్ స్పష్టం చేశారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ మీటింగ్ హాల్లో ఐ.అండ్.పీఆర్ (జిల్లా సమాచార మరియు పౌర సంబంధాల శాఖ) ఆధ్వర్యంలో జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ తొలి సమావేశాన్ని కమిటీ ఎక్స్ అఫిషియో సభ్యులుజాయింట్‌కలెక్టర్‌సి.విష్ణు చరణ్, ఐ.అండ్. పీఆర్ డిఐపిఆర్ఓ మరియు డిఎంఏసి మెంబర్ కన్వీనర్ ఏ.బాలకొండయ్యతో కలిసి కలెక్టర్ మరియు జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్ ఓ.ఆనంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ నియమ నిబంధనలను అనుసరించి అర్హత కలిగిన



ప్రతి ఒక్క జర్నలిస్టులకు అక్రిడి టేషన్ కార్డులను మంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ సమావేశంలో జిల్లాలో తొలి విడతగా 551 అక్రిడిటేషన్ కార్డులను మంజూరు చేయడం జరిగింది. ఇందులోభాగంగా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ మానవతా దృక్పథంతో ఆలోచించి అర్హత కలిగిన వారికి అక్రిడిటేషన్లు మంజూరు చేయాలని కోరగా, క్రమం తప్పకుండా పత్రికలు, పీరియాడికల్స్ డిఐపిఆర్ఓ కార్యాలయానికిఅందచేయాలని,నిజాయితీగాఉండే వాళ్లకి, ఎలాంటి తప్పులు చేయని వారికి నిబంధనల ప్రకారం అక్రిడిటేషన్లను మంజూరు చేస్తామని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సమావేశ నిర్వహించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పద్మావతి, జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు ఎస్.మహమ్మద్ అయుఫ్, ఏ.షఫీఉల్లా, సి.రవికుమార్, సి.ప్రతాప్, కె.అనిల్ కుమార్ రెడ్డి, యం.మల్లికార్జునరావు, వి.రామకృష్ణుడు, బి.సురేష్ బాబు, జి.చంద్రశేఖర్, ఎస్ఎండి.రసూల్, ఆర్.రామంజినేయులు, ఆర్వి ఎస్.ప్రసాద్, డిఎంహెచ్ఓ కార్యాలయం డిఎం ఈఓ, లేబర్ కార్యాలయం ఏసీఎల్ లావణ్య, హౌసింగ్ శాఖ మేనేజర్, ఏపీఎస్ఆర్టీసీ పీవో, ఐ.అండ్.పీఆర్ ఏపీఆర్ఓ ఫక్రుద్దీన్, పిఆర్ఓ వి.సూర్యనారాయణ రెడ్డి, టైపిస్ట్ దామోదర్ రెడ్డి, టెక్నీషియన్ కమల్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సర్వేలపై ఎంపీడీవో ఆరా

**ఆత్మకూరు ఫిబ్రవరి 6 మనంన్యూస్ :** ప్రభుత్వం చేపడుతున్న ఇంటింటి సర్వేలపై ఎంపీడీవో లక్ష్మి నరసింహా స్వామి సంబంధిత సిబ్బందితో ఆరాధించారు పది రూపాయలు శుక్రవారం మండల పరిధిలోని ఆత్మకూరు ముట్టాలా గోరదిండ్ల వేపచెర్ల పంపనూరు గ్రామపంచాయతీలలో జరుగుతున్న యూనిటెడ్ కుటుంబ సర్వే అక్షర ఆంధ్ర ఈ కేవైసీ సర్వేలను ఎంపీడీవో లక్ష్మి నరసింహా స్వామి పర్యవేక్షించారు సర్వే త్వరగా పూర్తిచేయాలని సూచించారు కుటుంబ సర్వేనందు సేకరించిన కుటుంబ సభ్యుల వివరాలు వారి వృత్తి వారు చదివిన వివరాలు మొదలగునవన్నీయు నమోదు చేయాలని తెలిపారు రాబోయే రోజులలో ప్రభుత్వం ద్వారా అందించేటటువంటి పథకాలకు ఇవి పూర్తి ఉపయోగపడతాయని ప్రజలందరూ తప్పక కుటుంబ సర్వే చేయు సిబ్బందికి సహకరించాలని కోరారు అక్షరాంధ్ర కార్యక్రమం ద్వారా తక్కువ విద్యభ్యాసించిన వారికి విద్యను మెరుగుపరుచుటకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు ఉపాధి హామీ శ్రామికులు మహిళా సంఘాల వారు ప్రజలు పూర్తి సహకరించాలని కోరారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు శిరీష ఉపేంద్ర మహబూబ్ బాషా వేపచెర్ల శిరీష సచివాలయ సిబ్బంది సునీత యామిని ప్రసాద్ వీఆర్వో విష్ణువర్ధన్ చిన్మయి కుమారి సచివాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు



# యాదవ గుడి, కళ్యాణ మండపం నిర్మాణంకు విద్యుత్ సౌకర్యం ఏర్పాటు

**సోమందేపల్లి టౌన్ ఫిబ్రవరి 6 మనం న్యూస్ :** మండల కేంద్రంలోని నక్కలగుట్ట సమీపంలో శ్రీ వేణు మాధవ యాదవ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో శుక్రవారం శ్రీకృష్ణుడి గుడి నిర్మాణానికి మరియు కల్యాణ మండపం నిర్మాణానికి సంబంధించి విద్యుత్తు లైను విద్యుత్ సర్వీసును మండల యాదవ సంఘం నాయకులు తీసుకోవడం జరిగింది. ఇటీవల హిందూపురం పార్లమెంట్ సభ్యులు బికే పార్థసారథి, మంత్రి సవితంలో యాదవ కుల బంధువుల కోసం శ్రీకృష్ణుని గుడి, కల్యాణ మండప నిర్మాణానికి స్థలంతో పాటు పెద్ద ఎత్తున నిధులు సమకూర్చారు. ఈ సందర్భంలో



యాదవ కులస్తులు బోరు వేయడం, భగీరథమ్మ తల్లి ,గంగాదేవి తోడు కావడం నాలుగు ఇంచుల నీరు పడడం జరిగింది. బోరుకు మోటర్ ను అమర్చిశుక్రవారం9గంటలకు గంగపూజ కార్యక్రమంయాదవులనిర్వహించారు. స్వీట్లను పంచుకొని స్టార్టర్ గ్రీన్ బటన్ నొక్కి మోటార్ ఆన్ చేయడం స్వచ్ఛమైన నీరు రావడంతో తమ ఆనందోత్సవాన్ని ఒకరికొకరు పంచుకొన్నారు. ఈ సందర్భంగా మండల యాదవ సంఘం గౌరవ సలహాదారులు జిపి నరసింహులు యాదవ్, అధ్యక్షులు మహేష్ యాదవ్, ప్రధాన కార్యదర్శి గోపాల్ యాదవ్, ప్రచార కార్యదర్శి రమేష్ యాదవ్, నాయకులు అంజి యాదవ్ , ఉపేంద్ర యాదవ్ ,మాజీ ఉపాధ్యక్షులు ముత్యాల యాదవ్, యూత్ అధ్యక్షులు మైలారియాదవ్,సహాయకార్యదర్శిఓబులేష్ యాదవ్, యూత్ ప్రచార కార్యదర్శి నాగరాజ్ యాదవ్, మహిళలు అనిత, మంజుల, సుకన్య, మంజులమ్మ తదితర యాదవ కులస్తులు పాల్గొన్నారు.

# వేసవికాలంలో నిరంతరంగా తాగునీటి సరఫరానే లక్ష్యం




**ధర్మవరం అర్బన్ ఫిబ్రవరి 6 మనంన్యూస్** : వేసవి కాలంలో నిరంతరాయంగా తాగునీటి సరఫరాను అందించడం లక్ష్యంగా గ్రామ పంచాయతీలలో చేతి పంపులను, తాగునీటి బోర్లను మరమ్మతు చేయడానికి శ్రీకారం చుట్టినట్లు ఎంపీడీవో సాయి మనోహర్ తెలిపారు. క్రాస్ కార్యక్రమాన్ని ఆయన చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమం అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, డిప్యూటీ ఎంపీడీవో ఆర్డబ్ల్యూఎస్ అధికారులు, సి వి ఏ పి బృందం మరియు స్థానిక ప్రజా ప్రతినిధుల పాల్గొన్నారు. పనిచేయని చేతి పంపులను గుర్తించి తక్షణ మరమ్మత్తు కోసం ప్రాధాన్యత ఇవ్వబడుతుందన్నారు. నిర్వహణ పనులను వేగవంతం చేయడానికి వేగవంతమైన ప్రతిస్పందన బృందాలను ఏర్పాటు చేసామన్నారు. రోజువారీ పర్యవేక్షణ పురోగతిని ట్రాక్ చేస్తుంది పంచాయతీ కార్యదర్శులు క్షేత్ర సిబ్బందితో కలిసి స్థానిక సంఘాలతో సమన్వయం చేసుకుని సమర్థవంతమైన అమలును నిర్ధారిస్తారని తెలిపారు. మండలంలోని ప్రతి నివాసానికి సురక్షితమైన తాగునీటిని అందించడానికి ఈ కార్యక్రమం ప్రాధాన్యత ఇస్తుమన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# "మీ భూమి మీ హక్కు" కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం



**ధర్మవరం అర్బన్ ఫిబ్రవరి 6 మనంన్యూస్** : రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తలపెట్టిన మీ భూమి మీ హక్కు కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జ్ మహేష్ చౌదరి, మండల కన్వీనర్‌లక్ష్మన్నపిలుపునిచ్చారు. శుక్రవారంస్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ధర్మవరం మండల పరిధిలోని రావులచెరువు గ్రామంలో మనభూమి మన హక్కు కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కుటుంబ ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ హాజరవుతున్నారు. కావున తమ గ్రామాల నుంచి మన టిడిపి పార్టీ నాయకులు, మండల గ్రామ నాయకులు, కార్యకర్తలు అందరూ రావులచెరువుగ్రామానికిశనివారంఉదయం10:00గంటలకు హాజరుకావాలని కోరారు. కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోస్ట్ కార్డ్ యుటిఎఫ్ ఉద్యమం...

**ధర్మవరంఅర్బన్ ఫిబ్రవరి 6 మనంన్యూస్** :12వ పిఆర్‌సి కమిటీ అమలు, మధ్యంతర భృతి తదితర ఆర్థిక అంశాలపై పోస్ట్ కార్డ్ యుటిఎఫ్ ఉద్యమం చేస్తున్నామని యుటీఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రామకృష్ణ నాయక్ పేర్కొన్నారు. శుక్రవారం ధర్మవరం పట్టణం లోనీ శాంతినగర్ హై స్కూల్ నందు యుటిఎఫ్ ఆధ్వర్యంలో పోస్ట్ కార్డు ద్వారా తమ ఆర్థిక సమస్యలను "పిఆర్సి, ఆర్థిక ఇతర డిమాండ్లపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి యుటీఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రామకృష్ణ నాయక్ ఆధ్వర్యంలో 200 పోస్ట్ కార్డులను పోస్ట్ ద్వారామొదటి విడతలో పంపించారు. చంద్రబాబు నాయుడుకు పంపుతున్న పోస్ట్ కార్డులను ఉపాధ్యాయులు ప్రదర్శించి అనంతరం ముఖ్యమంత్రికి పంపడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం పట్టణ శాఖగౌరవ అధ్యక్షులు కేవీ నాగిరెడ్డి, సాయి గణేష్, ప్రదీప్ కుమార్ స్థానిక పాఠశాలప్రధానోపాధ్యాయులుఉమాపతిప్రాథమికపాఠశాల ప్రధానోపాధ్యాయులు జానకి ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొనడం అయినది.



# రాయలసీమ ప్రాజెక్టుల గురించి మాట్లాడే నైతిక హక్కు మీకు లేదు

- వైసీపీ నేతలపై ఎమ్మెల్యే పరిటాల సునీత ఆగ్రహం
- కుంటిమద్ది చెరువును పరిశీలించి గంగపూజ చేసిన ఎమ్మెల్యే
- మేము ఏం చేశామన్నదానికి ప్రత్యక్ష సాక్ష్యమే ఈ నీరు
- సీఎం చంద్రబాబు చొరవతోనే మళ్లీ సీమ ప్రాజెక్టులకు మహర్దశ
- సెంటు భూమి కూడా సేకరించని వారు కూడా మాట్లాడుతున్నారన్న సునీత



**అనంతపురం ఫిబ్రవరి 6 మనం న్యూస్ :** రాయలసీమ ప్రాజెక్టుల గురించి మాట్లాడే నైతిక హక్కు వైసీపీ నాయకులకు లేదని.. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రామగిరి మండలంలోని కుంటిమద్ది చెరువును ఆమె పరిశీలించి గంగపూజ నిర్వహించారు. చెరువు ఆయకట్టు కింద సాగవుతున్న పంటల వివరాల గురించి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానికటీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ రాయలసీమకు ఏదో ద్రోహం జరిగిపోయిందని ఊగిపోతున్న వైసీపీ నాయకులకు కళ్ల ముందే ఇంత పెద్ద ఎత్తున హంద్రీనీవా నీరు పారుతున్న దృశ్యాలు కనిపించడం లేదా అని నిలదీశారు. కరవుతో అల్లాడుతున్న అనంతపురం జిల్లాకు ఈ రోజు 40టీఎంసీల మేర నీరు వస్తోందంటే.. అది ముఖ్యమంత్రి చంద్రబాబు ముందు చూపు వలనేనన్నారు. గత ఐదేళ్లలో సీమకు నీరందించే ప్రాజెక్టులపై ఎంత ఖర్చు చేశారో చెప్పగలరా అని నిలదీశారు. హంద్రీ-నీవా ప్రాజెక్టు గత ఐదేళ్లలో పూర్తిగా నిర్లక్ష్యానికి గురైంది. ఇందుకు ప్రత్యక్ష ఉదాహరణ పరిటాల రవీంద్ర అప్పర్ పెన్నార్ ఎత్తిపోతల పథకం అన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో 804కోట్లతో రెండు రిజర్వాయర్ల నిర్మాణంతో పాటు పేరూరు ప్రాజెక్టుకు నీరందించే పనులు ప్రారంభమయ్యాయన్నారు. కొంతవరకు భూసేకరణతో పాటు 30శాతం కాలువ త్రవ్వకం పనులు కూడా జరిగాయన్నారు. అయితే ఆ తర్వాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం కనీసం సెంటు భూమి సేకరించలేదు, తట్టెడు మట్టి కూడా తీయలేదన్నారు. పైగా పుట్ట కనుమ, సోమవాండ్లపల్లి రిజర్వాయర్ల స్థానంలో పుట్టకనుమ రద్దుచేసి కొత్తగా దేవరకొండ, ముట్టాల, గొరిదిండ్ల రిజర్వాయర్లు తెస్తామని ప్రగల్భాలు పలికారన్నారు. కానీ రిజర్వాయర్లు కాదు కదా.. కనీసం సెంటు భూమి కూడా సేకరించలేదన్నారు. వైసీపీ ఆ రోజే చిత్తశుద్ధితో వ్యవహరించి ఉంటే.. నియోజకవర్గం సస్యశ్యామలం అయ్యేదన్నారు. మాకు చిత్తశుద్ధి ఉంది కాబట్టే ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు పరిటాల రవి వర్ధంతి సందర్భంగా ఈ పనులు మళ్లీ పునః ప్రారంభించామన్నారు. అసలు వైసీపీ నాయకులు మాట్లాడేందుకు ఏమీ లేక రాయలసీమలిఫ్ట్ఇరిగేషన్‌ప్రాజెక్టును తలకెత్తుకున్నారన్నారు. అనుమతులు లేకుండానే మట్టి పనులు చేసి రూ.900 కోట్లు కొల్లగొట్టారని విమర్శలు చేశారు. వాస్తవంగా ఈ ప్రాజెక్టును అనుమతులు లేనికారణంగా2020లోనేఆపేశారన్నారు. కూటమి ప్రభుత్వ 19 నెలలపాలనలో రూ.8 వేల కోట్లు సీమ ప్రాజెక్టులకు ఖర్చు చేసిందన్నారు. అంతే కాకుండాముందస్తుప్రణాళికతోఅన్ని రిజర్వాయర్లలో నీరు ఉండేలా చేశారన్నారు. ప్రస్తుతం వైసీపీ నేతలు తమ ఉనికి కోసమే ఛలో పోతిరెడ్డిపాడు లాంటి కార్యక్రమాలునిర్వహిస్తున్నారన్నారు. ప్రాజెక్టుల విషయంలో వైసీపీ నాయకులతో చెప్పించుకునే స్థితిలో ఈ ప్రభుత్వం లేదని.. ఇప్పటికే ఇచ్చిన మాట ప్రకారం అన్ని ప్రాజెక్టులను మళ్లీ పట్టాలెక్కించిందని ఎమ్మెల్యే సునీత స్పష్టం చేశారు.



# సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకల కోసం అన్ని ఏర్పాట్లు చేపట్టాలి

జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్

**అనంతపురం, కలెక్టరేట్ ఫిబ్రవరి 06 మనంన్యూస్ :**
శ్రీ సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకల కోసం ఇబ్బంది లేకుండా అన్ని ఏర్పాట్లు చేపట్టాలని జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో శ్రీ సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకలపై సంబంధిత శాఖల అధికారులతో జాయింట్ కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 13, 14, 15వ తేదీలలో గుత్తి మండలం సేవాగఢ్ లో నిర్వహించే శ్రీ సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకలనుసజావుగానిర్వహించాలన్నారు. వేడుకల కోసం పోలీస్ వారు పకడ్బందీగా బందోబస్తు ఏర్పాటు,ట్రాఫిక్,బ్యారికేడ్‌ఏర్పాట్లు చేయాలన్నారు. ఆర్టీసీ నుంచి బస్సులు ఏర్పాటు చేయాలని, గుత్తి - గుంతకల్లు మధ్యలో సేవాగఢ్ వద్ద స్టాపింగ్ ఏర్పాటు చేయాలని, అవసరమైతే అదనపు బస్సులను కేటాయించాలని ఆదేశిం చారు. పంచాయతీరాజ్‌శాఖ ఆధ్వర్యంలో సేవాలాల్ కు వెళ్లే రోడ్ లో జంగిల్ క్లియరెన్స్ చేయాలని, గుంతలు పూడ్చాలని, పార్కింగ్ ప్రాంతాలను శుభ్రం చేయాలని,అవసరమైనచోటబ్యారికేడింగ్ చేయాలని, శానిటేషన్ జాగ్రత్తగా చేపట్టాలన్నారు. ఎస్పిడిసిఎల్ ఆధ్వర్యంలో నిరంతరం విద్యుత్ సరఫరా చేయాలని, ఆర్డబ్ల్యుఎస్ శాఖ నుంచి తాగునీటిని అందుబాటులో ఉంచాలని, టాయ్ లెట్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఫైర్ సేఫ్టీ పాటిస్తూ స్టాల్ ఏర్పాటు చేయాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖ నుంచి మూడు రోజులపాటు మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేయాలని, 104, 108 వాహనాలను కూడా అందుబాటులో ఉంచాల న్నారు. అన్ని శాఖల అధికారులతో డిటిడబ్ల్యుఓ సమన్వయం చేసుకోవాలని,జయంతి వేడుకలను విజయవంతం చేయాలనిఆదేశించారు. ఈసమావేశంలో గుంతకల్లుఆర్డీఓ ఏబీవీఎస్బి శ్రీనివాస్, గుంతకల్లు డిఎస్పీ శ్రీనివాస్,డిటిడబ్ల్యుఓ శ్రీనివాసరావు, శ్రీ సేవాలాల్ మహరాజ్ ట్రస్ట్ అధ్యక్షుడు కేశవనాయక్, ట్రస్ట్ నుంచిఅశ్వత్థనాయక్,బాలానాయక్, డీఎల్డిఓ విజయలక్ష్మి,ఆర్డబ్ల్యుఎస్‌ఈఈశ్రీనివాసులు, ఆర్. అండ్.బిడిఈఈ సత్యనారాయణ, గుత్తి, గుంతకల్లు తహసీల్దార్లు పుణ్యవతి, రమాదేవి, జిల్లా టూరిజం అధికారి జయకుమార్ బాబు, ఆర్అండ్బి ఎస్ఈ మురళీకృష్ణ, ఏపీఎస్ఆర్టీసీ డిఎం ఖాజావలి, గుత్తి పిఎస్ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ రామారావు, ఎంపీడీవో ప్రభాకర్,పీఆర్ఏఈఈమల్లేష్‌నాయక్, ఎస్పిడిసిఎల్ డిఈ, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.



# ఘనంగా వాసవి కన్యకా పరమేశ్వరి విగ్రహ ప్రతిష్ట వార్షికోత్సవ వేడుకలు



**ధర్మవరం అర్బన్ ఫిబ్రవరి 06, మనంన్యూస్ :** స్థానిక వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో వాసవి కన్యకా పరమేశ్వరి దేవి మూలవిరాట్ ప్రతిష్టించి 24 సంవత్సరాల పూర్తి అయిన సందర్భంగా ఆర్యవైశ్య సంఘం వాటి అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు చంద్రశేఖర్ శర్మ, నారాయణ శాస్త్రి ఆధ్వర్యంలో ఉదయం అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి మూల విరాట్ కన్యకా పరమేశ్వరి దేవి విగ్రహానికి భక్తులతో పాలాభిషేక కార్యక్రమం నిర్వహించారు. అనంతర వాసవి మహిళా మండలి సభ్యులచే వాసవి పారాయణ కార్యక్రమం మహా మంగళ హారతి కార్యక్రమం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. సాయంకాలం లలితా పారాయణ కార్యక్రమం, సహస్ర దీపాలంకరణ, రథోత్సవం తదితర ప్రత్యేక పూజ కార్యక్రమాలు అనంతరం మహా మంగళ హారతి నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు జూటూరు రమణయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎల్లంపల్లి సుదర్శన్ గుప్త, పిన్ను అశోక్ కుమార్, తబ్జుల్ శ్రీనివాసులు, దేవాలయ కమిటీ చైర్మన్ పిన్ను శ్రీనివాస్ ప్రసాద్, పిఆర్ఓ గ్రంధే శ్రీనివాసులు, గూడూరు శ్రీనివాసులు, గోవిందు, వాసవి మహిళా మండలి అధ్యక్షురాలు పొడమల రూపరాగిణి, నల్లపేట మంజు సంయుక్త, కాకుమాని కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.



# మితిమీరుతున్న విద్యాసంస్థల ఆగడాలు



**అనంతపురం ఫిబ్రవరి 6 మనంన్యూస్ :** అనంతపురం జిల్లా కేంద్రంలో విద్యాసంస్థల ఆగడాలు రోజురోజుకు మితిమీరిపోతున్నాయి. పదవ తరగతిలో పరీక్షల్లో రాయకముందే ప్రస్తుతం 9వ తరగతి చదువుతున్న వారికే 10వ తరగతి సిలబస్ ప్రారంభించారు. ప్రారంభించడంతోపాటు పదవ తరగతి పాఠ్యపుస్తకాలు ముందే బుక్ చేసుకొని వెంటనే తేవాలని ఫీజులు అడ్వాన్స్ బుక్ చేయాలని క్లాస్ టీచర్లతో విద్యార్థులను తల్లిదండ్రులను ఒత్తిడి చేసి మానసికంగా తల్లిదండ్రులను తీవ్ర ఆందోళన కలిగిస్తున్నారు. పలు సంఘాల నాయకులు అధికారులు ఫీజు రాయితీల చెప్పిన అడ్మిషన్లన్నీ పూర్తిస్థాయిలో పదవ తరగతి ఫీజు ముక్కు పిండి మరియు వసూలు చేసే తీవ్ర ప్రయత్నం చేస్తున్నారు. విద్యా సంవత్సరం ప్రారంభంలో అయితే పుస్తకాలను పెట్టడం కొనమనడం అధికారులకు ఇబ్బందికరమైన విష యాలు. వీటన్నిటినీ దృష్టిలో ఉంచుకొని విద్యా సంస్థలు కొత్త దొంగ పద్ధతులు నేర్చుకున్నారు. తల్లిదండ్రుల నుండి క్లాస్ టీచర్లకు సమాధానాలు చెప్పలేక తీవ్ర ఇరకాటానికి గురవుతున్నారు. పుస్తకాలు కొనడానికి బుక్ స్టాల్‌కి వెళ్తే అడ్వాన్స్ కింద అమౌంట్ చెల్లిస్తే తప్ప మీకు పుస్తకాలు రావని కరాకండిగా చెబుతున్నారు. డబ్బులు కట్టి మరీ బుక్ స్టాల్ చుట్టూ ప్రదక్షిణ చేస్తున్నారు.

10వ తరగతి పరీక్షలు రాయికనే ముందస్తు అక్రమ ఇంటర్ అడ్మిషన్లు..కార్పొరేట్ విద్యా సంస్థల్లో ఏవోలు, పిఆర్ఓస్ ను పంపి ఇంటి ఇంటికి కచ్చితంగా తిప్పి ఎన్ని అడ్మిషన్లు చేసినావ్ అంటూ తీవ్రంగా మానసిక వేదన గురి చేస్తున్నారు. అడ్మిషన్ చేసే క్రమంలో తల్లిదండ్రులకు వారు మీ కుమారుడికి ఇన్ని మార్పులు వస్తే మీ అమ్మాయికి ఎన్ని మార్కులు వస్తే ఫీజులో ఇంత శాతం రాయితీ ఇస్తామని చాలా చాలా తప్పు తప్పుగా మాట్లాడుతూ మీకు ఎవరైనా తెలిసిన విఐపి లతో మాట్లాడిస్తే మరింత ఫీజు తగ్గిస్తామని

- ప్రస్తుత 9వ తరగతి లోనే 10వ తరగతి సిలబస్ ప్రారంభం
- పదవ తరగతి ఫీజు ఫిక్స్ చేసుకోవాలని వెంటనే పుస్తకాలు కొనాలని క్లాస్ టీచర్లుపై ఒత్తిళ్లు
- బుక్ స్టాల్స్‌లో పుస్తకాలు డిమాండ్, ముందుగానే అడ్వాన్స్ కడితేనే పుస్తకాలు
- పదవ తరగతి పరీక్షలు జరగనే ముందుగానే ఇంటర్అడ్మిషన్లు చేస్తున్నారు
- కసాపురం ఆంజనేయులు

అబద్ధాలు చెప్పి మరి అడ్మిషన్లు చేయించుకుంటున్నారు. దీంతో పదో తరగతి పరీక్షలు రాసే విద్యార్థులపైతీవ్రఒత్తిడికి గురయ్యే పెను ప్రమాదం ఉంది. ఎన్ని మార్కులు వస్తే అంత ఫీజు రాయితీ అని చెప్తూ దీనివల్ల విద్యార్థుల్ని మానసికంగా క్షోభకు చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు.

అధికారులు చోద్యం చూస్తున్నారు.. ఈసారి మరి ముందుగానేనిస్సిగ్గుగావ్యవహరించడంచాలా దారుణమైన విషయం. తల్లిదండ్రులారా ఆలోచించండి. అధికారులకువిద్యాసంస్థల ఆగడాలను అరికట్టాలనికసాపురం ఆంజనేయులు పిలుపునిచ్చారు.

# 30ఏళ్ల నుంచి పెండింగ్‌లో ఉన్న సమస్యలకు పరిష్కారం చూపించాం

- 20నెలల్లోనే నగరంలో అభివృద్ధి అంటే ఏంటో చూపించాం
- ప్రజా దర్బార్ కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

**అనంతపురం ఫిబ్రవరి 06 మనం న్యూస్ ప్రతినిధి :** గత 30 ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న సమస్యలకు తాము పరిష్కారం చూపించామని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ అన్నారు. శుక్రవారం ఆయన స్థానిక అర్బన్ టి.డి.పికార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. టి.డి.పి నాయకులు,సంబంధిత అధికారులతో కలిసి అర్జీలు స్వీకరించారు.ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూగత వైసిపి ప్రభుత్వ హయాంలో టీడీపీ సానుభూతిపరులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు రాకుండా చేశారన్నారు. కక్షపూరిత విధానాలతో పింఛన్లు, రేషన్ కార్డులు ఇతర వాటిని తొలగించారన్నారు.ఇలాంటి వాటిపై అర్జీలు ఎక్కువగా వస్తున్నాయన్నారు.



తొలగించిన వాటిని తాము వెంటనే పునరుద్ధరిస్తామన్నారు. త్వరలో కొత్త రేషన్ కార్డులు, పింఛన్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు.గత ఐదేళ్లలో నియోజకవర్గంలో ఎక్కడా ఎటువంటి అభివృద్ధి జరుగలేదన్నారు.తమ కూటమి ప్రభుత్వం 30-40ఏళ్ల సమస్యలకు కూడా పరిష్కారం చూపుతుందన్నారు. నగరంలోనిరుద్రంపేట, శ్రీనగర్ కాలనీలలో 80అడుగుల రోడ్డును వేశామన్నారు.డంపింగ్ యార్డులో చెత్తను క్లియర్ చేసి 10ఎకరాల్లో పార్కును ఏర్పాటు చేస్తామన్నారు. చెత్త ప్రాసెసింగ్ యూనిట్ ను ఏర్పాటు చేస్తున్నామన్నారు.గతంలో ప్రభుత్వ పథకాలకు సంబంధించి బటన్ నొక్కుతున్నామంటూ వై. ఎస్. జగన్ ప్రజల్ని మోసం చేశారని ఎమ్మెల్యే దగ్గుపాటి ఆరోపించారు.సర్వే రాళ్లు, ప్రజల ఆస్తి పత్రాలపై జగన్ తన ఫోటోలు వేసుకున్నారన్నారు.ప్రజల ఆస్తులను కాజేయాలని చూశారన్నారు. అందుకే ప్రజలుసార్వత్రికఎన్నికల్లో వైసీపీని ఓడించారన్నారు.ఇప్పుడు రాజముద్రతో తాము ప్రజలకు పాసుపుస్తకాలుఇస్తున్నామన్నారు.ఇదిప్రజల కోసం, ప్రజల పక్షాన నిలబడే కూటమి ప్రభుత్వమన్నారు.

# అక్రమసం పాదనే లక్ష్యంగా దొంగతనాలు: డిఎస్‌పి

- 12 ద్విచక్ర వాహనాల స్వాధీనం ఇద్దరు దొంగలు అరెస్ట్
- నిందితుడు అనంతబాబు పరారీలో..

**ధర్మవరం అర్బన్ ఫిబ్రవరి 6 మనం న్యూస్ :** అక్రమ సంపాదనే లక్ష్యంగా చేసుకుని ద్విచక్ర వాహనాల దొంగతనాలను చేస్తు ఆ సొమ్ముతో జల్సాలు అలవాటు పడ్డారని ధర్మవరం డిఎస్పి హేమంత్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం ధర్మవరం టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో విలేకరుల సమావేశంలో డిఎస్పీ మాట్లాడుతూ... జిల్లా ఎస్పీ, ఎస్డి పి ఓ ఆదేశాల మేరకు..శ్రీ సత్య సాయి జిల్లా మరియు ధర్మవరం పట్టణం పరిసర ప్రాంతాల్లో వరుసగామోటార్ సైకిల్ దొంగతనాలకు పాల్పడిన ఇద్దరు నిందితులను ధర్మవరం బత్తలపల్లి రోడ్డులో, మార్కెట్ యార్డ్ ముందర సాకే మల్లికార్జున, (ఇందిరా నగర్, ధర్మవరం),మద్దినేని నాగరాజు (ముదిగుబ్బ ఓల్డ్ టౌన్, ముదిగుబ్బ గ్రామం & మండలం)లనుఅరెస్ట్ చేయడం జరిగిందన్నారు .ప్రత్యేక బృందం ఏర్పాటు చేసి దొంగతన కేసును ఛేదించి 12 మోటార్ సైకిళ్లు స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. పరారీలో ఉన్న నిందితుడు అనంతబాబుతో కలిసి పాత మోటార్ సైకిళ్లను, బలహీనమైనలేదాచెడిపోయినలాక్స్ ఉన్న వాహనాలను లక్ష్యంగా చేసుకొని, డూప్లికేట్ / డమ్మీ కీస్



ఉపయోగించి దొంగతనాలు చేశారు. అవసరమైన మోడళ్లకు ముందుగా ఆర్డర్ తీసుకుని, ఆ మోడల్ వాహనాలను దొంగతనం చేసి విక్రయించేవారు మరియు సదరు అనంత బాబు కు మద్దినేనీ నాగరాజు బంధువు, మల్లికార్జున చిన్ననాటి క్లాస్ మెట్ వీరు ముగ్గురు కలిసి వారి జల్సాలకు అక్రమంగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశ్యంతో మోటార్ సైకిల్లు దొంగతనం చేయడం వాటిని మారుమూల ప్రాంతాలలో విక్రయించడం లాంటి నేరాలు చేస్తున్నారు. అదేవిధంగా ధర్మవరంలోనే కాకుండా ఇతర ప్రాంతాల్లో కూడా కేసులు ఉన్నట్లు డి.ఎస్.పి తెలిపారు. ఈ కేసులు చేదించడానికి కృషి చేసిన పోలీస్ ప్రత్యేక బృందానికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐ రెడ్డప్ప, ఏఎస్ఐ డోనార్ సింగ్ బాబురావు, పోలీస్ సిబ్బంది శ్రీన, షాకీర్, రాజప్ప తదితరులు పాల్గొన్నారు.

# రూ. 35 వేల కోట్ల బకాయిల చెల్లించాలని మంత్రికి వినతి



**ధర్మవరం అర్బన్ ఫిబ్రవరి 6 మనంన్యూస్ :** ఉద్యోగులకు రావలసిన పిఆర్‌సి, డిఎ, సరెండర్ సెలవులతో పాటు రావలసిన రూ. 35 వేల కోట్ల బకాయిల చెల్లించాలని శ్రీ సత్య సాయి జిల్లా అధ్యక్షులు వి. బి. భాస్కర్ రెడ్డి కోరారు. శుక్రవారం ధర్మవరం పట్టణంలో రాష్ట్ర కుటుంబ ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘశీ రాష్ట్రఅధ్యక్షులు కె.ఆర్.సూర్యనారాయణ ఆదేశాల మేరకు,ధర్మవరం తాలూకా అధ్యక్షకార్యదర్శులు సాయి ప్రకాష్, ఓబులేష్ ఆధ్వర్యంలో మంత్రిని కలిసి వినతపత్రంఅందజేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘంరాష్ట్రఉపాధ్యక్షులువినయ్‌మోహన్ ,జిల్లాకార్యదర్శి రామాంజినేయులు, జిల్లాఉపాధ్యక్షులులోకేశ్వరరెడ్డి,రవి,మహిళా విభాగం రాష్ట్ర సహాయ కార్యదర్శి శ్యామలమ్మ,జిల్లా కార్యదర్శి రజిత ధర్మవరం కార్యవర్గ సభ్యులు,పాల్గొన్నారు.

# నీటి సమస్య పరిష్కరిస్తాం



**ఆత్మకూరు ఫిబ్రవరి 6 మనంన్యూస్ :**మంచినీటి సమస్య తప్పక పరిష్కరిస్తామని ఎంపీడీవో లక్ష్మి నరసింహ స్వామి అన్నారు ముట్టాల గ్రామంలో మంచినీటిసమస్యపరిష్కరించాలని నియోజకవర్గ ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ నుండి ఆదేశాలు రావడంతో శుక్రవారం మండల పరిధిలోని ముట్టాల గ్రామంలో బీసీ కాలనీలోనే నీటి సమస్య గుర్తించి కాలనీలో బోరు వేయడం జరిగింది నీరు దాదాపు రెండించుల పైబడి పడినట్లు అధికారులు తెలిపారు నీటి సమస్య ఎమ్మెల్యే దృష్టికి తెలపగానే వెంటనే స్పందించి పరిష్కరించినందుకుకాలనీవాసులు మండల టిడిపి కన్వీనర్ గంటి శ్రీనివాసులు ముట్టాల సొసైటీ చైర్మన్ లింగన్న పాపం పల్లి శ్రీనివాసరెడ్డి బెస్త జయప్ప భాష్యం వెంకట్రామిరెడ్డి గంటి నరసింహులు గంటి రవీంద్ర యాదవ్ డీలర్ ఎరి స్వామి బాకా రమేష్ ఫీల్డ్ అసిస్టెంట్ వేణు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు

# మర్తాడులో చిని ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేయాలి

- మూడు చెరువులకు హంద్రీనీవా నీరు అందించాలి
- పళ్ళ శ్రీనివాసులు రావును కలిసి వినతిపత్రం అందజేసిన ఆవుల కృష్ణయ్య

**గార్లదిన్నె ఫిబ్రవరి 6 మనం న్యూస్ :** విజయవాడలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో శుక్రవారం పార్టీ అధ్యక్షులు పళ్ళ శ్రీనివాసులు రావును అనంతపురం జిల్లా టీడీపీ బీసీ సెల్ అధ్యక్షులు ఆవుల కృష్ణయ్యమర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రంసమర్పించారు.ఈ సందర్భంగా ఆవుల కృష్ణయ్య మాట్లాడుతూ.. నారా లోకేష్ చేపట్టినయువగళంపాద యాత్ర సందర్భంగా మర్తాడుగ్రామంలోచినీ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. ఆ హామీని అమలు చేస్తూ తక్షణమేయూనిట్‌ఏర్పాటు చేయాలని కోరారు.అలాగే మర్తాడు గ్రామంలో ఉన్న మూడు చెరువులకు హంద్రీనీవా కాలువ ద్వారా నీటినినింపి, గ్రామంలో నీటి కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.



## యువకులకు క్రికెట్ కిట్లు పంపిణీ చేసిన మంత్రి




**బత్తలపల్లి, ఫిబ్రవరి 6 మనంన్యూస్:** క్రికెట్ ప్రియులకు మంత్రి సత్య కుమార్ యాదవ్ కిట్లు పంపిణీ చేశారు. శుక్రవారం బత్తలపల్లిలో వికసిత్ భారత్ జిరామ్ జి అవగాహన కార్యక్రమంలో బత్తలపల్లి మండలానికి చెందిన యువకులు స్థానిక నాయకులను ఇట్లు కావాలని త్వరగా వెంటనే మాజీ ఎంపీపీ గొల్లపల్లి వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ సింగల్ విండో అధ్యక్షుడు కేసనపల్లి వెంకటచౌదరి (పిల్ల చౌదరి), శ్రీకాంత్ రెడ్డి కలిసి అప్పటికప్పటి ఇట్లు తీసుకొని వచ్చిమంత్రిచేతులమీదుగా యువకులకు పంపిణీ చేయించారు.

## కేబుల్ వైర్ల దొంగలు అరెస్టు



**రాయదుర్గం ఫిబ్రవరి 6 మనంన్యూస్ :** మండలంలోనిసిద్ధాపురం పొలాల్లో గత నాలుగు రోజుల క్రితం కేబుల్ వైర్ల ను దొంగతనం చేసిన ఇద్దరినీ వ్యక్తులను అరెస్టు చేసినట్టు స్థానిక ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి ఓ ప్రకటనను విడుదల చేశారు. ఆయన తెలిపిన మేరకు వివరాలు ఇలా మండలం లోని ఓబుళాపురం చెక్ పోస్ట్ వద్ద కేబుల్ వైర్లను దొంగత నానికి పాల్పడిన ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి వారి వద్ద నుండి సుమారు రూ.50 వేలు విలువ చేసే కేబుల్ వైర్లు, మోటార్ సైకిల్ ను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.వారి వివరాలు ఇలా బళ్లారి జిల్లా గుడారి నగర్ కు చెందిన శ్రీను, పరశురామ్ గా గుర్తించారు. వీరిని అరెస్టు చేసి కోర్టు కు తరలించామన్నారు.

## ఎమ్మెల్యేని కలిసిన ఎస్సై గౌతమ్



**ఆత్మకూరు ఫిబ్రవరి 6 మనంన్యూస్ :** ఆత్మకూరు ఎస్సై గౌతమ్ శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద రాప్తాడు నియోజకవర్గ ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మను ఎస్సై మర్యాదపూర్వకంగా కలిశారు పుష్పగుచ్ఛం అందజేసి సంతోషం వ్యక్తం చేశారు విధుల పట్ల బాధ్యతాయుతంగా నిర్వర్తించి భవిష్యత్తులో ఉన్నత స్థాయి బాధ్యతలు చేపట్టాలని ఎమ్మెల్యే అన్నట్లు తెలిపారు

## గుడిబండలో ఉచిత కంటి ఆపరేషన్ మెగా వైద్య శిబిరం

**గుడిబండ ఫిబ్రవరి 6 మనం న్యూస్ :** జ్ఞానవృక్ష చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నేడు శుక్రవారం గుడిబండ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచిత కంటి ఆపరేషన్లు నిర్వహిస్తున్నట్లు ట్రస్ట్ అధ్యక్షుడు వరప్రసాద్ ఓ ప్రకటనలో తెలిపారు. బెంగళూరుకు చెందిన శంకర కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో నిర్వహిస్తారు. ఉదయం 8 నుండి మధ్యాహ్నం ఒక గంట వరకు కంటి పరీక్ష నిర్వహించి ఆపరేషన్ అవసరం ఉన్న యెడల బెంగళూరుకు తీసుకొని వెళ్లి ఆపరేషన్ నిర్వహిస్తారు. ఆపరేషన్ లో శుక్లమున్న ఎడల ఆపరేషన్ ఖర్చులను జ్ఞానవృక్ష ట్రస్ట్ భరిస్తుందని భోజనం వసతి, ప్రయాణం, వసతి ఖర్చులు కూడా అన్ని ఉచితంగా అందిస్తుందని ఆయన తెలిపారు.

# ఏపిపిఎస్సి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

### ఇంచార్జి డిఆర్ఓ రామ్మోహన్



**అనంతపురం, కలెక్టరేట్ ఫిబ్రవరి 06 మనంన్యూస్ :** ఏపిపిఎస్సి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని ఇంచార్జి డిఆర్ఓ రామ్మోహన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్ లోని ఇంచార్జి డిఆర్ఓ ఛాంబర్ లో ఏపిపిఎస్సి పరీక్షలకు సంబంధించి సమన్వయ సమావేశాన్ని ఇంచార్జి డిఆర్ఓ నిర్వహించారు.ఈ సందర్భంగా ఇంచార్జి డిఆర్ఓ మాట్లాడుతూ ఈనెల 9వ తేదీ నుంచి 13వ తేదీ వరకు ఐదు రోజులపాటు జిల్లాలో ఏపిపిఎస్సి పరీక్షలను (ఫోర్ రిక్రూట్మెంట్ నోటిఫికేషన్ రిటన్ టెస్ట్, ఓఎంఆర్ బేస్డ్ ఆబ్జెక్టివ్ టైప్) నిర్వహించడం జరుగుతుందన్నారు. ఉదయం సెషన్ 9:30 గంటల నుంచి, మధ్యాహ్నం సెషన్ 02:30 గంటల నుంచి నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లాలోని నాలుగు పరీక్ష కేంద్రాల్లో పరీక్షలను నిర్వహించడం జరుగుతుందని, ఇందుకు లైజన్ అధికారులుగా తహసిల్దార్లు శేషారెడ్డి, దాసరి ఓబులేసు, శ్రీధర్ మూర్తి, పుణ్యవతిలను నియమించడం జరిగిందన్నారు. ఈ నెల 9, 10వ తేదీలలో ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ & అసిస్టెంట్ బీట్ ఆఫీసర్ ఇన్ ఏపీ ఫారెస్ట్ సబార్డినేట్ సర్వీస్ (మెయిన్స్) పరీక్షలకు సంబంధించి 691 పోస్టులకు 13,845 మంది అభ్యర్థులు, అలాగే తనేదర్ ఇన్ ఏపీ ఫారెస్ట్ సబార్డినేట్ సర్వీస్ కు సంబంధించి 10 పోస్టులకు 3,190 మంది అభ్యర్థులు, 11వ తేదీన నిర్వహించే ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ గ్రేడ్ – 3 ఇన్ ఏపీ ఎండోమెంట్ సబార్డినేట్ సర్వీస్ కు సంబంధించి 07 పోస్టులకు 20,106 మంది అభ్యర్థులు, 12, 13వ తేదీలలో నిర్వహించే ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ ఇన్ ఏపీ ఫారెస్ట్ సబార్డినేట్ సర్వీస్ కు సంబంధించి 100 పోస్టులకు 2,346 అభ్యర్థుల పరీక్షలకుహాజరవుతారన్నారు. పరీక్షలను ఎలాంటి లోటుపాట్లులేకుండా సజావుగా నిర్వహిం చేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని, పరీక్ష కేంద్రాలలో పటిష్ట బందోబస్తు నిర్వహించాలని, అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. ఉదయం 9 గంటల సెషన్‌కు 8 గంటల నుంచి 8:45 గంటల వరకు (గ్రేస్‌పిరియడ్15 నిమిషాలతో కలుపుకొని) పరీక్ష హాల్లోకి అనుమతించడం జరుగుతుందని, మధ్యాహ్నం 2 గంటల సెషన్ కు 1 గంట నుంచి ఒకటి 45 గంటల వరకు (గ్రేస్ పిరియడ్ 15 నిమిషాలతోకలుపుకొని)పరీక్షహాల్లోకి అనుమతించడం జరుగుతుందని, ఈ విషయాన్ని అభ్యర్థులు గమనించాలనిసూచించారు. ఈ సమా వేశంలో కలెక్టరేట్ ఏవో అలెగ్జాండర్, ఏపిపిఎస్సి సెక్షన్ ఆఫీసర్లు వై.శ్రీనివాస్, వై.మల్లికార్జునరావు, లైజన్ అధికారులు,ఆయాశాఖలఅధికారులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల నివారణ పై అవగాహన కార్యక్రమం

- చెడు వ్యసనాలకు బానిసై జీవితాలు నాశనం చేసుకోకండి ▪ మంచి మార్గంలో నడుద్దాం... మంచి భవిష్యత్‌ను పొందుదాం



**రాయదుర్గం ఫిబ్రవరి 6 మనం న్యూస్ :** మండలంలోని స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్ నందు మాదకద్రవ్యాల నివారణపై ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధాకర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా"చల్ల శ్రీలక్ష్మి,ఏఎన్ఐ.విజయకుమార్, ఫిజికల్ డైరెక్టర్ అశోక్ అధ్వర్యంలో విద్యార్థిని, విద్యార్థులకు మాదక ద్రవ్యాల నివారణపై కార్యక్రమంను నిర్వహించి ప్రతిజ్ఞ చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి బాలురే రేపటి పౌరులు కావున ప్రతి ఒక్కరూ మార్గదర్శకులు కావాలి ప్రతీ మంచి, చెడు రెండు కోణాలు ఉంటాయన్నారు.అందులో చెడును పారద్రోలి మంచినే గ్రహించాలి, చెడు వ్యసనాలు మంచిది కాదు.హెరాయెన్ కొకైన్ అనే మాదక ద్రవ్యాలు చాలా ప్రమాదకరం అని పొగాకు తాగడం మరియూ పొగాకు పదార్థాలను వాడకూడదని మెదడు, లివర్ మరియూ అన్ని అవయవాలు క్యాన్సర్ బారిన పడి శ్వాసకోశ వ్యాధులకు గురై ప్రాణానికే ప్రమాదం అని యువత మంచి దారిలో నడిచి సమాజంలో మార్గదర్శకులు కావాలని సూచించారు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఎన్. ఈశ్వరయ్య మాదక ద్రవ్యాలపైన పాటలు పాడి వినిపించారు విద్యార్థినీ విద్యార్థులకు చైతన్యం కలిగించారు. అలాగే స్పర్శ్ కార్యక్రమంలో భాగంగా కుష్టునివారణ 30 జనవరి2026తేదీన గాంధీ వర్ధంతి సందర్భంగా 13ఫిబ్రవరి2026వరకుఈకార్యక్రమం జరుగుతున్నది , స్పర్శలేని రాగిరంగు మచ్చలు గుర్తించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పంపవలేను, ఎండీటీ మందులు అందుబాటులో వుంటాయి. స్పర్శలేని రాగి రంగు మచ్చలు వున్నచో డాక్టర్ నిర్ధారణ తరువాత చికిచ అందించ బడును అని తెలియజేశారు.ఇందులో భాగంగానే ప్రధానోపాధ్యాయులు సుధాకర్‌తో కలెక్టర్ సందేశాన్ని, మలేరియా అధికారి భీమాతో సర్పంచ్ సందేశాన్ని, చదివి వినిపించారు. కార్యక్రమనంతరం మాదక ద్రవ్యాల వ్యతిరేక పై ప్రతిజ్ఞను, స్పర్శ్ ప్రతిజ్ఞను ఏ.ఎన్. ఎం భగ్యశ్రీ అందరితో పలికించారు. ఈ కార్యక్రమానికి వైద్యసిబ్బంది హెల్త్ సూపర్వైజర్ రుక్మిణీ ఆశ లు పోలీస్ సిబ్బంది ఉపాదాయిని, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు

### ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ



**సింగనమల ఫిబ్రవరి 6 మనం న్యూస్ :** సింగనమల మండల కేంద్రంలో బి.ఆర్.సి కార్యాలయము ప్రారంభించి మహిళల కోసం మహిళా సంఘాలలో ఉన్న సభ్యురాలు వారి కాలు మీద వాళ్ళు నిలబడే విధంగా ఒకరి పైన ఆధారపడకుండా చేతివృత్తుల ద్వారా వ్యాపారాల ద్వారా పదిమందికి ఉపాధి కల్పిస్తూ అభివృద్ధి చెందే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలయికతో ఎన్ వి ఈ పి ప్రాజెక్టును ప్రారంభించి మహిళల అభ్యుదయ కోసం పాటుపడుతూ ఉన్న కూటమి ప్రభుత్వం మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో మహిళల అభివృద్ధి కోసం ఎమ్మెల్యే శ్రీ బండారు శ్రావణి శ్రీ సీఎం కార్యాలయం నుంచి వెనుకబడిన ప్రాంతమైన మన సింగనమల నియోజకవర్గం వర్గానికి ఒక క్రొత్త పథకాన్ని తీసుకొచ్చి మహిళ లోకానికి ఒక వరముగా ఇచ్చినటువంటి స్థానిక శాసన సభ్యురాలు బండారు శ్రావణి శ్రీ కి ఆరు మండలాల మహిళలు ప్రత్యేకంగా సింగనమల హెడ్ క్వార్టర్ నందు ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేసినందుకు మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ ఆమెకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు ఈ పథకాలను మహిళలు అభివృద్ధి చెందాలని మనస్ఫూర్తిగా దేవుని కోరుకుంటూ సింగనమల నియోజకవర్గం శాసనసభ్యులు బండారు శ్రావణి శ్రీకి నియోజకవర్గప్రజలద్వారా తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలుకూటమి నాయకులు కార్యకర్తలు వివిధ శాఖల అధికారులు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము ఈ కార్యక్రమంలో ఆరు మండలాల కన్వీనర్లు అధికారులు కూటమి నాయకులు పాల్గొన్నారు



# బౌండోవర్‌ను ఉల్లంఘించిన కేసుల్లో ఇద్దరికి 7 రోజుల రిమాండ్..

### తాడిపత్రి జైలుకు తరలింపు




**అనంతపురం ఫిబ్రవరి 06 మనం న్యూస్ ప్రతినిధి :** నేరాలు పదే పదే చేస్తే చట్టం ఎలా గట్టిగా పని చేస్తుందో తెలియజేసే సంఘటన శుక్రవారం పెద్దపప్పూరులో జరిగింది. పెద్దపప్పూరు మండలం తిమ్మనచెరువు గ్రామానికి చెందిన ఇద్దరు గతంలో పలు క్రిమినల్ కేసుల్లో నిందితులుగా బౌండోవర్‌కు గురయ్యారు. బౌండోవర్ అనంతరం కూడా తిరిగి నేర కార్యకలాపాలలోపాల్గొనడంతో గమనించిన పోలీసులు తాజాగా మరికొన్ని కేసులు నమోదు చేసారు. పెద్దపప్పూరు మండల ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ బాలాజీ రాజు ఎదుట నిందితులను హాజరు పరిచారు. ఇద్దరు నిందితులకు 7 రోజుల పాటు రిమాండ్ విధిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. సి.ఐ రామ సుబ్బయ్య, పెద్దపప్పురు ఎస్.ఐ పర్యవేక్షణలో నిందితులను తాడిపత్రి జైలుకు తరలించారు. అరెస్టయిన వారిలో తిమ్మన చెరువుకు చెందిన యెర్రబలిగారి నాగ రాజు(38) ఉన్నాడు. ఇతనిపై బౌండోవర్‌కు మునుపు పలు కేసులున్నాయి.

## హనుమంతరాయుడు అకాల మరణం బాధాకరం

### - మాజీ ఎంపీ ,తలారి రంగయ్య



**కుందుర్పి, ఫిబ్రవరి, 6 మనంన్యూస్ ;** మండలంలోని యర్రగుంట గ్రామానికి చెందిన ఎస్. హనుమంత రాయుడు (36)చిన్న వయసులోనే అనారోగ్యంతో మృతి చెందడం అత్యంత బాధాకరమని శుక్రవారం అనంతపురం మాజీ ఎంపీ, కళ్యాణదుర్గం వై,యస్ఆర్‌సిపి,సమన్వయకర్త, తలారి ,రంగయ్య ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయం తెలిసిన వెంటనే యర్రగుంట గ్రామానికి చేరుకున్న ఆయన, హనుమంత రాయుడు భౌతికకాయానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం రాయుడి కుటుంబ సభ్యులనుపరామర్శించి,వారినిఓదార్చినారు. ఈ క్లిష్ట సమయంలో హనుమంత రాయుడుకుటుంబానికినేనుఎల్లవేళలాఅండగాఉంటానుఅని భరోసా ఇచ్చారు. ఈ నివాళులర్పించిన వారిలో ఆ పార్టీ స్థానిక సీనియర్ నాయకులు, వివిధ మండలాల కన్వీనర్లు, ఎంపీపీలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్‌ను వివాహ కార్యక్రమానికి ఆహ్వానం

### రాయదుర్గం వాల్మీకి అధ్యక్షులు బండి

**రాయదుర్గం ఫిబ్రవరి 6 మనంన్యూస్ :** రాష్ట్ర ఆరోగ్య శాఖా మంత్రి సత్య ప్రసాద్ యాదవ్ ను ఆహ్వానించిన నియోజకవర్గ వాల్మీకి సంఘం అధ్యక్షులు బండిక్రిష్టప్పతనయుడివివాహానికి ఆహ్వానించారు. శుక్రవారం వాల్మీకి సంఘం అధ్యక్షులు బండికిష్టప్ప ఆ సేవాసమితి ఉపాధ్యక్షులు మలకన్న, ఉప కార్యదర్శి నాగలాపురంనారాయణస్వామి,న్యాయ సలహాదారులు న్యాయవాది రవిచంద్ర సభ్యులతో కలిసి ఆయన ధర్మవరం పట్టణంలోని ఎన్డీఏ కార్యాలయంలో మంత్రిని కలుసుకొని వివాహ ఆహ్వాన పత్రిక అందజేసి రాయదుర్గం పట్టణం మార్కెట్ యార్డ్‌లో జరుగునున్న తన కుమారుడి వివాహానికి ఆహ్వానించారు. కార్యక్రమంలోఆసేవాసమితిమీడియాసలహాదారులు బోయపాటి ప్రకాష్, పొగాకు రామచంద్ర, పెనుగొండ ఈశ్వరయ్య, విశ్రాంతి ఉద్యోగి రామాంజనేయప్రసాద్, వాల్మీకి యువ నాయకులు హరీష్, ముత్తయ్య, మిత్రులు విశ్రాంతి ఉద్యోగి గొల్ల గోపాల్, గోల్డ్ విజ్జి, గాజుల భీమరాజు పాల్గొన్నారు.



# క్రీడలతో మానసిక ఉల్లాసం..

### అనంతలో జిల్లా పోలీస్ స్పోర్ట్ అండ్ గేమ్స్ మీట్ ప్రారంభించిన జిల్లా ఎస్పీ పి.జగదీష్



**అనంతపురం ఫిబ్రవరి 06 మనం న్యూస్ ప్రతినిధి :** క్రీడలు, ఆటలు ద్వారా ఫిజికల్ ఫిట్ నెస్‌తో పాటు మానసికోల్లాసం కల్గుతుందని జిల్లా ఎస్పీ జగదీష్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక పోలీస్ పెరేడ్ మైదానంలో జిల్లా పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్.పి. జగదీష్ మాట్లాడుతూ నిత్యం విధుల్లో బిజీగా ఉండే పోలీసు సిబ్బందికి స్పోర్ట్స్ అండ్ గేమ్స్ ఫిజికల్ ఫిట్ నెస్ తో పాటు ఎంతో మానసికోల్లాసాన్ని కలిగిస్తుందన్నారు. కొంత వరకు పని ఒత్తిడి నుంచి కూడా ఉపశమనం పొందవచ్చున్నారు. నిత్యం మనం చేసే విధులకు ఈ క్రీడా స్ఫూర్తి ఎంతో దోహదం చేస్తుందని ఎస్పీ పేర్కొన్నారు. ఈ స్పోర్ట్స్ మీట్లో జిల్లాలోని ఏ.ఆర్., స్పెషల్ పార్టీ విభాగాలతో కలిపి ఏడు క్రీడా బృందాలు పాల్గొన్నాయి. ముందుగా... స్పోర్ట్స్ మీట్ అండ్ గేమ్స్ మీట్ ప్రారంభమయినట్లు సంకేతంగా కాగడా( జ్యోతి) వెలిగించారు. పతాకాలను ఆవిష్కరించారు. శుభ సూచికగా తెల్ల కపోతాలను, బెలూన్లను ఎగురవేశారు. జిల్లా ఎస్పీ ఈ బృందాలను పరిచయం చేసుకుని వారి నుంచీ గౌరవ వందనం స్వీకరించారు. రాష్ట్ర డిజిపి ఆదేశాల మేరకు ప్రతీ యేటా స్పోర్ట్ అండ్ గేమ్స్ మీట్ ను నిర్వహిస్తున్నామన్నారు. హోదాలు మరచి అందరూ ఒక టీంగా ఏర్పడి కష్టించాల్సి ఉం టుందన్నారు. చిన్న, పెద్ద తేడాలు లేకుండా సిబ్బంది మధ్య ఒక స్నేహపూర్వకవాతావరణం ఏర్పడుతుందన్నారు. అంతేకాక ఒక పని కోసం అందరూ కలసి శ్రమించే సమిష్టితత్వం అలవడు తుందన్నారు. ముఖ్యంగా సిబ్బంది మధ్య సమన్వయం పెరుగుతుందన్నారు. సమిష్టిగా, సమ న్వయంతో పనిచేస్తే ఎలాంటి సవాళ్లనైనా సులువుగా ఎదుర్కోవచ్చన్నారు. పోలీసుశాఖలోప్రతీ ఒక్కరూ క్రమశిక్షణ, దేహదారుఢ్యం కల్గి ఉండటం చాలా ముఖ్యమన్నారు. ఈ స్పోర్ట్స్ అండ్ గేమ్స్‌తో ఇవి మెరుగు పడుతాయన్నారు. స్పోర్ట్ అండ్ గేమ్స్ లో పాల్గొనే ప్రతీ ఒక్కరూ నిబద్ధత కల్గి ఉండాలన్నారు.. ఇదే మాదిరిగానే నిత్యం మనం చేసే విధుల్లో నిబద్ధత కనబరిస్తే ప్రజలకు మెరుగైనసేవలు అందించ వచ్చన్నారు. తద్వారా పోలీసుశాఖకు కూడా మంచి పేరు వస్తుందన్నారు. పోలీసుశాఖలో చేరిన తొలినాళ్లలో నేర్చుకున్న శిక్షణను ఇవి మరువనీయవన్నారు. జిల్లాలో నిర్వహించే క్రీడల్లో మంచి ప్రతిభను కనబరిచి రేంజ్ , రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో జరిగే పోలీసు క్రీడల్లో బాగా రాణించి జిల్లా పోలీసు శాఖకు మంచి పేరు తీసుకురావాలని జిల్లా ఎస్పీ జగదీష్ ఆకాంక్షించారు. అనంతరం ...800 మీటర్ల పరుగు, వాలీబాల్ క్రీడలను ఎస్పీ పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో తాడిపత్రి ఏఎస్పీ రోహిత్ కుమార్ చౌదరి, ట్రైనీ ఐపిఎస్ అధికారి అశ్వినీ మణిదీప్,ఏ.ఆర్ అదనపు ఎస్పీ ఇలియాస్ బాషా, డీఎస్పీలు వి.శ్రీనివాసరావు, నీలకంఠేశ్వరరెడ్డి(ఏ.ఆర్ ), సూర్యనారాయణరెడ్డి (డిటిసి), సి.ఐ లు ధరణికిశోర్, రాజేంద్రనాథ్ యాదవ్ , జగదీష్ , శేఖర్ , వెంకటేష్ నాయక్ , నీలకంఠ, జయపాల్ రెడ్డి, శివగంగాధర్ రెడ్డి, దేవానంద్ ,రాగిరి రామయ్య, వలీబాష, కరుణాకర్ ,ఆర్.ఐ లు పవన్ కుమార్ , మధు, రాముడు, ఎస్సైలు రుష్యేంద్రబాబు, గౌస్ ,ఆర్.ఎస్.ఐ లు జాఫర్, బాబ్జాన్ , మగ్బూల్ , రమేష్ నాయక్ ,జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్ నాథ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్ ఎస్ ఐ జాఫర్, గాండ్ల హరినాథ్, లక్ష్మీనారాయణ, సరోజ, తదితరులు పాల్గొన్నారు.



# క్షేత్రస్థాయిలో పార్టీని మరింత బలపర్చాలి

- పార్టీ బలోపేతమే లక్ష్యం
- ప్రతి గ్రామం ప్రతి బూత్‌లో కార్యక్రమాలు ప్రజలకు చేరాలి
- మంత్రి సత్య కుమార్ యాదవ్

**ధర్మవరం అర్బన్, ఫిబ్రవరి 6, మనంన్యూస్ :** ధర్మవరం ఎన్డీఏ కార్యాలయంలో ఏర్పాటు చేసిన భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుల సమావేశంలో రాష్ట్ర వైద్య & ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ,.. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పాలన సాగిస్తోందని, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, పేదల జీవన ప్రమాణాల మెరుగుదల దిశగా అనేక సంస్కరణాత్మక కార్యక్రమాలు అమలు చేస్తోందని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో అమలవుతున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా పార్టీ శ్రేణులు క్షేత్రస్థాయిలో మరింత చురుకుగా పని చేయాలని సూచించారు. పార్టీ బలోపేతమే లక్ష్యంగా మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా పనిచేయాల్సిన అవసరం ఉందని మంత్రి పేర్కొన్నారు. ప్రతి గ్రామం, ప్రతి బూత్‌లో పార్టీ కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో మండల అధ్యక్షుల పాత్ర కీలకమని, ప్రజల సమస్యలను సకాలంలో గుర్తించి సంబంధిత శాఖల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. ఆరోగ్య రంగంలో రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ, ప్రభుత్వ ఆసుపత్రుల్లో మౌలిక సదుపాయాల



కల్పన, వైద్య సేవల నాణ్యత పెంపు, పేదలకు మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యంగా అనేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రజలకు ప్రభుత్వ సేవలపై పూర్తి అవగాహన కల్పించడంలో పార్టీ నాయకులు వారధిగా నిలవాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో బీజేపీ మండల అధ్యక్షులు, పార్టీ కార్యకర్తలు, నాయకులు తమ తమ పరిధిలో ఎదురవుతున్న సమస్యలు, పార్టీ కార్యక్రమాలఅమలుపరిస్థితినిమంత్రిదృష్టికితీసుకువచ్చారు. వాటిపై సానుకూలంగా స్పందించిన మంత్రి, సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నియోజకవర్గ నాయకులు,మండలాలఅధ్యక్షులు,పార్టీకార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భారీ ర్యాలీతో సియస్ఐటిఎ నూతన షాపింగ్ కాంప్లెక్స్ ప్రారంభం

### హాజరైన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం



**గుత్తి ఫిబ్రవరి 06 మనంన్యూస్ :** గుత్తి పట్టణం లోని ఉన్న సియస్ఐ టి ఎ రాయలసీమ అధ్యక్ష మండలం మాల్టస్ స్మిత్ ఎడ్యుకేషన్ కాంప్లెక్స్ ఫేస్-11 ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానం మేరకు ముఖ్య అతిథులుగా గుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం హాజరైనారు. ముందుగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం కి సియస్ఐ టి ఎ చర్చి వారు బాణ సంచాలు పేల్చి శాలువా కప్పి పూలమాలవేసి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే గుత్తి పట్టణం సియస్ఐ టి ఎ చర్చి నందు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం చర్చి నుండి గుత్తి పట్టణం గాంధీ సర్కిల్లో ఉన్న నూతన కాంప్లెక్స్ వరకు భారీ ర్యాలీగా వచ్చి షాపింగ్ కాంప్లెక్స్ ను వైభవంగా ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ రూములు తీసుకున్న వ్యాపారస్తులు మంచిగా వ్యాపారాలు చేసుకుంటే చర్చి వారు ఇంకా అభివృద్ధి చేస్తారని తెలియజేశారు. వ్యాపారస్తులకు శుభాభినందనలు తెలియజేశారు. అనంతరం నూతనంగా నిర్మించబోయే షాపింగ్ కాంప్లెక్స్ లకు భూమి పూజ చేశారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే క్రిస్టియన్స్ వారిని చాలా ఆదుకుంది అని తెలియజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సియస్ఐ టి ఎ చర్చి వారు నూతన షాపింగ్ మాల్ ప్రారంభోత్సవానికి నన్ను పిలవడం చాలా సంతోషకరంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సి యస్ ఐ టి ఎ చర్చి ఫాదర్స్ మరియు సభ్యులు గుత్తి పట్టణం మరియు మండల ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు అనుబంధ కమిటీ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గ్రంథాలయాలు అక్షర బాండాగారాలు



▪ ప్రక్షాళన దిశగా అడుగులు వేద్దాం ▪ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వడ్డే వెంకట్

**అనంతపురం, ఫిబ్రవరి 6 మనంన్యూస్:** జిల్లా గ్రంథాలయ సంస్థలో కొందరు సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తున్నారని, సమయ పాలన పాటిం చడం లేదని ఇటీవల పత్రికల్లో వచ్చిన కథనాలపై జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వడ్డే వెంకట్ స్పందించారు. వ్యవస్థను గాడిలో పెట్టేందుకు ఆయన అధికారులతో శుక్రవారం సమీక్ష సమా వేశం నిర్వహించారు. సమయ పాలన కచ్చితంగా పాటించాలని జిల్లాలోని అన్ని శాఖా గ్రంథాల యాలు ఉదయం 8:00 నుండి 11:00 వరకు మరియు సాయంత్రం 4:00 నుండి 7:00 వరకు విధిగా తెరిచి ఉండాలని అట్లు సమయపాలన పాటించని సిబ్బందిపై చర్యలు తీసుకోబడతాయాని అన్నారు. ముఖ హాజరు తప్పనిసరిగా వేయాలని విధులకు హాజరు కాకుండా గైర్హాజరయ్యే విధానానికి స్వస్తి పలకాలని అన్నారు,లొకేషన్ ఆధారిత ముఖ హాజరు వ్యవస్థను పకడ్బందీగా అమలు చేస్తామని ఎవరైనా విధులకు డూమ్మా కొట్టినట్లు తేలితే వారిపై చర్యలు ఉంటాయన్నారు. రాజకీయ పలుకుబడితో లేదా నిబంధనలకు విరుద్ధంగా వేసుకున్న డెప్యుటేషన్లను తక్షణమే సమీక్షించి, అవసరమైన చోట మాత్రమే సిబ్బందిని ఉంచుతామని జిల్లా కేంద్రంలో అదనంగా ఉన్న సిబ్బందిని సిబ్బంది కొరత ఉన్న ప్రాంతాలకు బదిలీ చేస్తామని అన్నారు. కూటమి ప్రభుత్వ పాలనలోపారదర్శకతకు ప్రాధాన్యత ఇస్తామని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో నిబంధనలకు విరుద్ధంగా జరిగిన నియామకాలు, వివిధ సమస్యలపైసమగ్రవిచారణ జరిపిస్తామని గ్రంథాల యాలను కేవలం రాజకీయ కేంద్రాలుగా కాకుండా విద్యార్థులకు, నిరుద్యోగులకు ఉపయోగపడే విజ్ఞాన భాండాగారాలుగా తీర్చిదిద్దుతామ న్నారు .జిల్లా గ్రంథాలయాల ప్రస్తుత పరిస్థితి, సిబ్బంది పనితీరు మరియు మౌలిక సదుపాయాలపై తగు చర్యలు తీసుకోవాలని సెక్రటరీ కమ్మన్న ను ఆదేశించారు. గ్రంథాలయాల అభివృద్ధికి పాఠకుల





సౌకర్యార్థం పని చేయడానికి మా ప్రభుత్వం కట్టు బడి ఉందన్నారు వ్యవస్థలో ఎవరైనా తప్పు చేస్తే ఎంతటి వారినైనా సహించేది లేదు అని చైర్మన్ స్పష్టం చేశారు. అదేవిధంగా జిల్లాలోని గ్రం థాలయాలకు పుస్తకాలు పంపిణీ చేశారు ఇటీవల రిపబ్లిక్ డే సందర్భంగా ఉత్తమ అవార్డులు అందుకున్న రామాంజీనమ్మ , జయసింహరాజు, శ్రీధర్ లని, ఇటివల ఏపీపీఎస్సీ ద్వారా గ్రూపు- 1, గ్రూపు -2 ఉద్యోగాలకు ఎంపికైనా కిరణ్,ఇబ్రహీం లను చైర్మెన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు, అలాగే ఉద్యోగసంఘాల జె.ఏ.సి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన క్యాలెండర్ చైర్మెన్ వడ్డే వెంకట్, సెక్రెటరీ కమ్మన్న ఆధ్వర్యంలో ఘనంగా ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో ఉద్యోగ సంఘాల జె.ఏ.సి నాయకులు ప్రతాపరెడ్డి, శ్రీని వాసులు, జయరాం, రవికుమార్ నాయుడు, రామాంజినేయులు, గోవిందు, శ్రీపతి, బొజ్జ నాయక్, ఖాజా మొద్దిన్, సీనా నాయక్, వివిధ మండలాల లైబ్రేరియన్లు తదితరులు పాల్గొన్నారు.

# యలమంజుల బాలాజీనీ గెలిపించుకుందాం

▪ అనంత బీసీ న్యాయవాదులు ▪ బీసీ న్యాయవాదుల రౌండ్ టేబుల్ సమావేశానికి మంచి స్పందన..



**అనంతపురం ఫిబ్రవరి 6 మనంన్యూస్:** ఈ నెల 13వ తేదీన జరగనున్న ఏపీ బార్ కౌన్సిల్ ఎన్నికల్లో మన బీసీ ముద్దుబిడ్డ హై కోర్ట్ ప్రభుత్వ న్యాయవాది యలమంజుల బాలాజీకే తమ తొలి ప్రాధాన్యత ఓటు అని అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని బీసీ న్యాయవాదులు ముక్తకంఠంతో ఉద్ఘటించారు. ఈ మేరకు శుక్రవారం సాయంత్రం స్థానిక వాల్మీకి కళ్యాణ మండపం నందు న్యాయవాది ఇటిగౌని బాలకృష్ణ అధ్యక్షతన ఏర్పాటు చేసిన బీసీ న్యాయవాదుల రౌండ్ టేబుల్ సమావేశానికి భారీ స్పందన లభిం చింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి బిసి న్యాయవాదులు తలారి ఆదినారా యణ, పోతుల నాగరాజు, బుడేన్ సాబ్, గోవిందరాజులు, వెంకట సుబ్బన్న, కే. రాజేంద్ర ప్రసాద్, సాకే నరేష్, శ్రీ హర్ష, వీరాంజనేయులు, ఫయాజ్, లక్ష్మన్న, విజయ, ప్రవల్లిక తదితరులు మాట్లాడారు. బీసీల భవిష్యత్ ప్రణాళిక, సామాజిక గౌరవం, బీసీల అభివృద్ధి ఐక్యతపై వారి వారి అభిప్రాయాలు తెలియజేస్తూ.. తమ తొలి ప్రాధాన్యత ఓటు యలమంజుల బాలాజీకే నని తెలియజేశారు. మిగిలిన నాలుగు ఓట్లు కూడా బీసీ అభ్యర్థులకే వేసి తమ ఐక్యత చాటుకోవాలని పలువురు సీనియర్ న్యాయవాదులు పిలుపునిచ్చారు.



# శ్రామికుల కోసమే పథకంలో మార్పులు

▪ ఉపాధి పనుల కోసం అత్యధికంగా భాజపా ప్రభుత్వమే ఖర్చు చేసింది ▪ ప్రతి ఒక్కరికీ 125 రోజులు కూలి పనులు



**బత్తలపల్లి, ఫిబ్రవరి 6 మనంన్యూస్:** ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న శ్రామికుల కోసమే పథకంలో మార్పులు తీసుకొచ్చినట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ సూచించారు. శుక్రవారం బత్తలపల్లిలో ఎంపీడీవో నరసింహనాయుడు అధ్యక్షతన వికసిత్ భారత్ జీ రామ్ జీ పథకం అవగాహన సభ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ పాల్గొని మాట్లాడుతూ దేశంలో మొట్టమొదటి సారిగా పనికి ఆహార పథకం అనే పేరుతో అప్పటి ప్రధాని అటల్ బిహారి వాజ్పేయి ఈ పథకాన్ని తీసుకువచ్చారని అందులో మార్పులు చేసి నాటి కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ఆర్జీఎస్ అనే పేరు పెట్టి ప్రారంభించింది అన్నారు. అప్పటి నుంచి కూడా అరకరా నిధులతో పథకాన్ని సాగించిందన్నారు. అయితే దేశ ప్రధానిగా నరేంద్ర మోడీ అయినప్పటినుండి అత్యధికంగా నిధులు కేటాయిస్తూ శ్రామికుల కోసం ఆదుకున్నారన్నారు. దోచుకొని దాచుకున్నారు..మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లో నాటి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దోచుకొని డబ్బులు అన్ని దాచుకొని ఈరోజు అసత్య ప్రచారాలు చేస్తున్నా రన్నారు. అయితే వీటిపై ప్రజలు ఎవరు నమ్మవద్దని వచ్చే ఎన్నికల్లో వారికి గుణపాఠం చెప్పాలని ఆయన సూచించారు. దేశ ప్రధాని కావాలని ఒక వ్యక్తి ఈ పథకాన్ని నిర్వీర్యం చేస్తున్నారని అసత్య ప్రచారాలు చేయడం ఏమిటని ప్రశ్నించారు. శ్రామికుల కోసం గతంలో వంద రోజులు ఉపాధి పనులు కల్పిస్తే, నేడు 125 రోజులు కల్పిస్తున్నామన్నారు. కావున ప్రతి ఒక్కరూ కూడా వీటిపై పూర్తిగా విషయాలు తెలుసుకొని ఉండాలన్నారు. జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు యర్రాయపల్లి సుబ్బరాయుడు, మండల కన్వీనర్ గోనుగుంట్ల నారాయణరెడ్డి, భాజపా మండల కన్వీనర్ ఆకులేటి భాస్కర్, మాజీ కన్వీనర్ ఆకులేటి వీరనారప్ప, భాజపా సీనియర్ నాయకుడు కేసనపల్లి వెంకట చౌదరి (పిల్లచౌదరి), మాజీ ఎంపీపీ గొల్లపల్లి వెంకటేశ్వరరెడ్డి, జడ్పిటిసి కోటి సుధా, కురుబ కార్పోరేషన్ రాష్ట్ర మాజీ చైర్మన్ కోటి ప్రకాష్ బాబు, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ ముల్లగూరి అయ్యప్ప, తెదేపా నియోజవర్గం రైతు సంఘం అధ్యక్షుడు చల్లా శ్రీనివాసులు, గోను గుంట్ల అమర్నాథ్, నెట్టెం రామకృష్ణ, ముసుగు రామచంద్ర తదితరులు ఉన్నారు.



# ఆ అధికారి తప్పు చేశారా..? లేదా..?

▪ నిజం తేలాలంటే.. అధికారులు విచారణ చేయాలి

▪ పేదలను ఆర్థికంగా చిధిమేసినా.. పట్టించుకోని ఉన్నతాధికారులు

**ధర్మవరం అర్బన్ ఫిబ్రవరి 6, మనంన్యూస్:** ధర్మవరం పట్టణ శివారున పోతుల నాగేపల్లి రెవెన్యూ పొలములో నిరుపేదలకు అందించిన ఇంటి పట్టాల్లో సొంతింటి కల నిర్మించుకున్న పేదల నుంచి విద్యుత్ స్తంభాలకు కాసారాలు మార్పుకోసం కాసులు దండుకున్న లైన్మెన్ పై మనం దినపత్రికలో "కాసులు కురిపిస్తున్న...కాసారాలు" శీర్షిక కథనం ప్రచురితమైన విషయం తెలిసింది. ఈ కథనానికి,డి ఈ స్పందించి లైన్మెన్ ను విచారించారు. ఎస్టిమేష న్ ప్రకారం కాసారాలు మార్పు చేసినట్లు లైన్మెన్ చెప్పారు. కానీ క్షేత్రస్థాయిలో పరిశీలనచేయకపోవడం వెనుకవిమర్శలకుతావునిస్తుంది.. తూతూ మంత్రం గా విచారణ చేసినట్టు తెలుస్తుంది. లైన్మెన్ అధికారిపై తప్పులు తేల్చేదె ప్పుడు...?అనిపట్టణంలోచర్చనీయాంశంగా మారింది. ఉన్నతాధికారుల అండదండలు నా వైపు ఉన్నాయి... నన్నేం.. చేస్తారంటూ.. తోటి సిబ్బందితో లైన్మెన్ చర్చించినట్లు విశ్వసనీయ సమా చారం. ట్రాన్స్కో జిల్లా ఉన్నతాధికారి డి, ఈ దృష్టికి సమస్య తెలిసినప్పటికీ ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం గమ నార్హం. కనీసంక్షేత్రస్థాయికివెళ్లిపేదలకుజరిగినఅన్యాయంపై విచారించక పోవడం బాధాకరం. కిందిస్థాయి సిబ్బంది తప్పులు చేస్తున్నప్పటికీ ఉన్నతాధి కారుల ఎలాంటి విచారణ చేయకపోవడం పలు విమర్శలకు తావిస్తుంది. ఈ విషయంపై ఏ.ఈ జానకి రామయ్య ను వివరణ కోరగా... తప్పకుండా క్షేత్రస్థాయిలో వినియోగదారుల నుంచి విచారణ చేస్తామని తెలిపారు. తప్పు చేసి ఉంటే తప్పకుండా ఉన్నతాధికారులు దృష్టికి వివరిస్తానని తెలిపారు.



# ఎస్.కె.యులో పచ్చని చెట్లు అగ్నికి ఆహుతి.. ఆకతాయిల నిర్వాకం

**అనంతపురం,ఫిబ్రవరి 06**
**మనం న్యూస్ ప్రతినిధి :**

విద్యా కుసుమాలు విరియాల్సిన విశ్వవిద్యాలయ ప్రాంగణంలో శుక్రవారం పచ్చని చెట్లు అగ్నికి ఆహుతయ్యాయి. అనంతపురంలోని శ్రీ కృష్ణ దేవరాయ విశ్వవిద్యాలయంలో గత ఐదేళ్లుగా పెంచుతున్న వందలాది వేప, రాగి చెట్లకు గుర్తుతెలియని ఆకతాయిలు నిప్పు పెట్టారు. ఈ ఘటనతో వర్సిటీలో ఒక్కసారిగా కలకలం రేగింది. యూనివర్సిటీ పరిసరాలను పచ్చదనంతో నింపాలన్న సంకల్పంతో ఆరేళ్ళ క్రితం వందల సంఖ్యలో వేప, రాగి మొక్కలను నాటారు. అప్పటి



నుండి వర్సిటీ సిబ్బంది, పర్యావరణ ప్రేమికులు ఎంతో శ్రమించి వాటిని సంరక్షిస్తూ వచ్చారు. ప్రస్తుతం అవి పెరిగి పెద్దవవుతున్న తరుణంలో, ఆకతాయిలు చేసిన ఈ పని వల్ల పచ్చని చెట్లు కాస్తా అగ్నికీలల్లో చిక్కుకుని మాడిపోయాయి. దుండగులు ఎండుగడ్డి సహాయంతో చెట్లకు నిప్పు అంటించినట్లు తెలుస్తోంది. ఒక్కసారిగా మంటలు వ్యాపించడంతో పక్కనే ఉన్న చెట్లు కూడా కాలిపోయాయి. ఒక చెట్టును పెంచడం అంటే ఒక బిడ్డను సాకడంతో సమానం. ఐదేళ్ల కష్టాన్ని నిమిషాల్లో బూడిద చేయడం అమానుషం" అని వర్సిటీ పర్యావరణ ప్రేమికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సంఘటనపై విచారించి దుశ్చర్యకు పాల్పడిన ఆకతాయిలను అరెస్టు చేసి, ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత అధికారులకు ఎంతైనా ఉంది.